17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
07 గురువారం, మార్చి 2024 పేజీలు: 14

## గెలిపించండి మీ ఋణం తీర్చుకుంటా

-ఎన్నికల ప్రచార శంఖం పూరించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

-చిన్నమండెం పాలెటమ్మా ఆలయంలో ప్రత్యేక పూజలు,-అమ్మ ఆశీర్వాదంతో ప్రారంభమైన ప్రచార యాత్ర

-హారతులు పట్టి ఆశీర్వదించిన తెలుగింటి ఆడపడుచులు,-బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

**రాయచోటి, మేజర్ న్యూస్**

రాయచోటి నియోజకవర్గ ప్రజలు ఒక్క సారి ఓటువేసి ఆశీర్వదించండి పాలెటమ్మ సాక్షిగా మీ ఋణం తీర్చుకుంటానని తెలుగుదేశం పార్టీ రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయి



మిగతా 2 లో

## జగనన్న చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్**



2 లో

## సార్వత్రిక ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి

క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఎలాంటి ఘటనలకు తావులేకుండా ఎన్నికలు జరిగేలా ప్రణాళికా బద్ధంగా బందోబస్తు ఏర్పాటు చేయాలి

పులివెందుల నియోజకవర్గ పోలీస్ అధికారులకు, సిబ్బందికి రెండవ దశ వర్క్ షాప్ లో దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్

2 లో



# ఆడేదెవరు ? ఆడించేదెవరు?

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**

ఎక్కడైనా యుద్ధం గెలవాలంటే ప్రత్యర్థిని నేరుగా ఎదుర్కొని గెలిచేవారు. అయితే రాజకీయ యుద్ధంలో మాత్రం గెలవడమే ముఖ్యం కాబట్టి పార్టీలు రకరకాల ఎత్తులు పైఎత్తులు వేస్తూ ప్రత్యర్థులను బురిడీ కొట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటారు. ప్రస్తుతం పార్లమెంటు కేంద్రమైన రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో అలాంటి పరిస్థితి నెలకొంది. కేవలం నెల వ్యవధిలో ఎన్నికలు ఉండడం, ఇప్పటికీ రాజంపేట టిడిపి అభ్యర్థి ఎవరో అధిష్టానం స్పష్టమైన ప్రకటన చేయకపోవడం తో తెలుగు తమ్ముళ్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు రకరకాల ఊహాగానాలతో రకరకాల ప్రకటనలతో రాజంపేటలో కోవర్ట్ రాజకీయాలు ప్రారంభమయ్యాయని స్పష్టంగా అర్థం అవుతుంది. టిడిపి టికెట్ కోసం ఎవరికి వారు అధిష్టానం వద్ద ప్రయత్నాలు సాగిస్తుండడం ఒక ఎత్తు అయితే, కొందరికి వైకాపా బడా నాయకుల నుండి మద్దతు లభిస్తుందనే వార్తలు వస్తుండడంతో ఒక్కసారిగా అసలు ఈ కోవర్ట్ పాలిటిక్స్ లు ఆడుతున్నది ఎవరు ఆడిస్తుంది ఎవరు అంటూ జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. పార్టీకి విధేయులుగా అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారికి టిక్కెట్ వస్తే పనిచేసేందుకు సిద్ధమని, అలా కాకుండా వైసిపి అండదండలు ఉన్నవారికి టికెట్ ఇస్తే మాత్రం పని చేసే ప్రసక్తే లేదని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తెగేసి చెప్తున్నారు. మరి ఎంతో చరిత్ర గల రాజంపేటలో అధికార ప్రతిపక్షాలు రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఎటువంటి వ్యూహాలైన పన్నేందుకు సిద్ధంగా ఉన్నాయని ఈ కోవట్ పాలిటిక్స్ ను చూస్తేనే అర్థమవుతుంది.

మిగతా 2 లో

-రాజంపేటలో మొదలైన కోవర్ట్ పాలిటిక్స్

-వైసీపీ వారే టిడిపిని ఆడిస్తున్నారా!

-కోవర్టులను నమ్మితే టిడిపి అడ్రస్ గల్లంతేనా?

-రాజకీయ చాణక్యుడు తప్పటడుగు వేసేనా

-ఏం జరుగుతుందోనని తెలుగు తమ్ముళ్లలో అంతర్మదనం

## దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

-దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

-దివ్యాంగులకు ట్రై సైకిల్స్, బ్యాటరీ త్రీ వీలర్స్, వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ ఉచితంగా పంపిణీ.

-పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్

**రాయచోటి, మేజర్ న్యూస్:**

దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లోజిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో ట్రై సైకిల్స్, బ్యాటరీ త్రీ వీలర్స్, వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ తదితర ఉపయోగ కారణాలను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ..

మిగతా 2 లో



## రైతుల శ్రేయస్సుకు, అభివృద్ధికి పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



2 లో

మొదటి పేజీ తరువాయి

మొదటి పేజీ తరువాయి

# ఆడేదెవరు ఆడించేదెవరు?

### టిడిపి వ్యూహాలన్నీ క్షణాల్లో బట్టబయలు

టిడిపి గెలుపు వ్యూహాలను కొందరు వ్యక్తులు వైసీపీకి చేరవేస్తున్నారనే ఆరోపణలు రాజంపేట వ్యాప్తంగా జోరుగా వినిపిస్తున్నాయి. అసలు వైసీపీ నాయకుల డైరెక్షన్లో పనిచేస్తున్న టిడిపి నాయకులు ఎవరా అని అందరూ ఆరా తీస్తున్నారు. టిడిపి అంతర్గతంగా సమావేశంలో మాట్లాడుతున్న విషయాలు కూడా వైసిపి నాయకులకు క్షణాల్లో చేరిపోతున్నాయనీ, అలాగే ఎలాగైనా రాజంపేటలో టిడిపి పార్టీని గెలవనీయకుండా చేసేందుకు మైకాపా నాయకులే టిడిపిలోకి వలసలను ప్రోత్సహిస్తూ , వందకు వందశాతం ఈసారి కూడా గెలుపు వైసిపిదే అని ధీమా వ్యక్తం చేస్తున్న తీరు చూస్తుంటే మరి టిడిపిలో వైసిపి కనుసన్నల్లో నడుస్తున్న నాయకులు ఎవరో అర్థం కాక క్యాడర్ అయోమయానికి గురవుతుంది.

### విభజించి ఓడించు

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో జిల్లా కేంద్రం విషయంలో అన్యాయం జరిగిందని ప్రజల్లో బాధ ఉంది. అలాగే ఈసారి తెలుగుదేశం పార్టీ రాజంపేట కు న్యాయం చేస్తామని హామీ ఇస్తే మాత్రం ప్రజలు మద్దతు ఇచ్చే అవకాశం కూడా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా కేంద్రం వ్యతిరేకతను అధికమించి టిడిపి నీ ఓడించాలంటే విభజించి ఓడించు అనే సూత్రం రాజంపేట టిడిపిలో అమలవుతుంది. అది ఎలా అంటే గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థుల కంటే ఇతర వ్యక్తుల లాబీయింగ్ లు జోరుగా కొనసాగుతూ ఉండడం, ఎంతవరకైనా ఖర్చు పెడతామని చెబుతుండడం చూస్తుంటే మరి వీరి వెనక ఎవరున్నారో తెలియదు కానీ రాజంపేట అసెంబ్లీలో మాత్రం కొందరు వైకాపా నాయకులకు టిడిపి నాయకులు అంట కాగుతున్నారనే విమర్శలు జోరుగా కొనసాగుతున్నారు. మరి వైసిపి కను సన్నల్లో నడుస్తూ టిడిపిని డ్యామేజ్ చేస్తున్న నాయకులు ఎవరో తెలియదు కానీ టీడీపీ అధిష్టానం మాత్రం రాజంపేట విషయంలో సెల్ఫ్ గోల్ వేసుకోవద్దని టిడిపి కార్యకర్తలు తెలియజేస్తున్నారు.

### రాజకీయ చాణక్యుడు తప్పటడుగు వేస్తారా?

రాజకీయాల్లో 40 సంవత్సరాల అనుభవం తో పాటు అనేక సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి రాజకీయ చాణక్యుడు గా పేరుపొందిన చంద్రబాబు రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి విషయంలో నిజమైన టిడిపి నాయకునికి ఇస్తారా లేక తప్పటడుగు వేస్తారా అని పలువురు చర్చించుకుంటున్నారు. వైసిపి నాయకులతో ఆర్థికంగా, బంధు పరంగా, వ్యాపార పరంగా లావాదేవీలు ఉన్న వ్యక్తులకు టికెట్లు ఇస్తే టిడిపి పని గోవిందా అని, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో జిల్లా కేంద్రం అంశం కు టిడిపి అనుకూలంగా ఉన్న కోవర్ట్ లకు కొమ్ము కాస్తే ఇబ్బందులు తప్పవని పలువురు హెచ్చరిస్తున్నారు. మరి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ను ఎలాగైనా గెలవాలని చూస్తున్నా టిడిపిలో వైసిపి నాయకులు చెప్పినట్లు ఆడే నాయకులు ఉన్నారనే వార్తలు గుప్పుమనడంతో అందరూ చంద్రబాబు నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. మరి నిజాయితీగా పార్టీకి పనిచేసిన వారికి టికెట్ దక్కుతుందో లేక ఇతరులకు దక్కుతుందో వేచి చూడాలి.

మొదటి పేజీ తరువాయి

## రైతుల శ్రేయస్సుకు, అభివృద్ధికి పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**రాయచోటి, మేజర్ న్యూస్**

ఎండనక వాననక ఆరుగాలం శ్రమిస్తున్న రైతుల శ్రేయస్సుకు, అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ తెలిపారు. 2023 ఖరీఫ్ లో వర్షాభావం (కరువు) మరియు డిసెంబర్ లో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సంభవించిన అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన వ్యవసాయ మరియు ఉద్యానవన రైతన్నల ఖాతాలలో బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ గా బటన్ నొక్కి ఇన్పుట్ సబ్సిడీని జమ చేశారు. ఈ కార్యక్రమానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, శాసనసభ వ్యవహారాల సమన్వయ కమిటీ సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్షురాలు జకియా ఖానం, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలోని మొత్తం 19516.21 హెక్టార్లకు గాను 34,889 మంది రైతుల ఖాతాలలో రూ. 35.57 కోట్ల ఇన్పుట్ సబ్సిడీ జమ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి వర్చువల్ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 2023 ఖరీఫ్ లో వర్షాభావం (కరువు) వల్ల 15946.36 హెక్టార్లలో పంటలు నష్టపోయిన 29026 మంది రైతన్నలకు రూ 26.37 కోట్లు, డిసెంబరులో మిచాంగ్ తుఫాను వల్ల 3569.84 హెక్టార్లలో వ్యవసాయ మరియు ఉద్యానవన పంటలు నష్టపోయిన 5863 మంది రైతులకు 9.20 కోట్ల నష్టపరిహారాన్ని ముఖ్యమంత్రి మంజూరు చేయడం జరిగిందన్నారు. అన్నదాతలకు అండగా నిలబడాలనే లక్ష్యముతో విత్తు నుండి విత్తనం వరకు ప్రతి దశలో రైతులకు సహాయ సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తరణ బలోపేతం చేయడానికి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సేవలను అందుబాటులో ఉండే విధముగా రైతు భరోసా కేంద్రాలను ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్తీలేని నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగు మందులు, ఈ- క్రాప్ బుకింగ్ ద్వారా పంటల బీమా, వడ్డీలేని ఋణాలు, ఇన్పుట్ సబ్సిడీ మొదలగు సేవలను అందిస్తూ ప్రభుత్వము అన్నదాతకు అన్ని విధాల అండగా నిలబడుతోందని చెప్పారు. అంతేగాక ప్రకృతి విపత్తుల వలన నష్టపోయిన రైతన్నలకు సత్వర ఉపశమనం కలిగించడానికి సీజన్ ముగిసేలోగా క్రమం తప్పకుండా ఇన్పుట్ సబ్సిడి మంజూరు చేయడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.

### రైతును రారాజుగా చేయడమే ముఖ్యమంత్రి జగనన్న ఆశయం:

రైతును రారాజుగా చేయడమే ముఖ్యమంత్రి జగనన్న ఆశయమని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్షురాలు జకియా ఖానం అన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ రైతు రాజ్యం తెచ్చారు. వ్యవసాయాన్ని ఒక పండుగలా చేశారని, ఉచిత విద్యుత్తో పాటు రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేశారని కొనియాడారు. తండ్రి ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్ మరో రెండు అడుగులు ముందుకేసి రైతు భరోసా, వడ్డీ లేని రుణాలు, కల్తీ లేని విత్తనాలు, ఎరువులు, 9 గంటల ఉచిత విద్యుత్తు, రైతు భరోసా కేంద్రాలు, ఉచిత పంటల బీమా, అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ల ఏర్పాటు తదితరాలతో రైతులను పూర్తిగా ఆదుకుంటున్నారని చెప్పారు. అంతేగాక దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసే లోగానే పరిహారం అందిస్తాం అన్న మాటను మరొకసారి నిలబెట్టుకుంటూ నేడు రైతుల ఖాతాలలో పంట నష్టం జమ చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమ పథకాలే కాకుండా ప్రజల సంక్షేమానికి కూడా ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. డిబిటి ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ లబ్ధి అందుతోంది. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, మహిళా శిశు సంక్షేమంలో భాగంగా బాలింతలు, గర్భవతులు, పిల్లలకు సంపూర్ణ పోషణ లాంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా చేయగలిగిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. ఈ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని కూడా వారు పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇన్పుట్ సబ్సిడీ పరిహారం రూ.రూ. 35.57 కోట్ల మెగా చెక్కును రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్, ఏడిఏ సువర్ణ లక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి రవిచంద్రబాబు, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

# దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అలింకో సంస్థతో మాట్లాడి ఎంతమంది అర్హత ఉంటే అంతమందికి దివ్యాంగులకు పరికరాలు అందజేయాలని ప్రోత్సహించడంతో, అందుకు సి ఎస్ ఆర్ గ్రాంట్ జమ చేయడంతో ఈరోజు రాయచోటి నియోజక వర్గంలో613 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ 1,03,97,155 విలువ చేసే వివిధ రకాల పరికరాలను పంపిణీ చేయడం హర్షదాయకమన్నారుదివ్యాంగులకు పరికరాలు అందజేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎంపీ, కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం వెళ్ళినప్పుడు వికలాంగుల స్థితిగతులు చెప్పినప్పుడు ఏదో రకంగా సహాయం ఉండాలని ఆలోచనతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇదివరకే ఒకసారి నియోజక వర్గంలో దివ్యాంగులకు ఉపకరణాలును అందచేసామన్నారు. గత ఏడాది ఆగస్టు నెలలో ప్రత్యేక శిబిరం నిర్వహించడం చేపట్టి 613 మందికి 24 రకాల ఉప కరణాలనుఅందచేస్తున్నారన్నారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్ కు రూ 17 వేలు లబ్దిదారుడి వాటా ఉండగా, ఈ మొత్తాన్ని సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఎంపీ మిథున్ రెడ్డి చెల్లించారన్నారు. కాళ్లు లేని వారికి, మాటలు వినపడని వారికి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ ఉంటే మనస్సుకు ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. ప్రభుత్వం మానవత్వంతో చేస్తున్న ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ప్రతి వ్యక్తిలో ఒక ప్రత్యేకత, నైపుణ్యం ఉంటుందని, దివ్యాంగులలో ఎంతో నైపుణ్యం గలవారు ఉన్నారని వీరందరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా ముందుకు వెళితే అనుకున్నది సాధించవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులకు దైనందిన కార్యక్రమాల్లో ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని, ఈ మంచి కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలో జీవించుటకు వికలాంగులకు అంగవైకల్యం అడ్డుకాదని పట్టుదలతో కృషి చేస్తే లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. ప్రభుత్వపరంగా దివ్యాంగులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు మంచి ఫలాలు అందుతాయన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్హన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేడు రాయచోటి ,రాజంపేట,రైల్వే కోడూరు నియోజక వర్గాలలోని 3711 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ. 2.08 కోట్లు విలువ చేసే పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం విలువైన పరికరాలు ఉచితంగా అందజేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, వికలాంగుల సంక్షేమ అధికారి కృష్ణ కిషోర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

### జగనన్న చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న చేసిన అభివృద్ధిని చూసి మరొకసారి ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు బుధవారం నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం 9వేపరాల గ్రామం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు గడప గడప కార్య క్రమంలో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమైన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, ప్రజలు సమస్యలను తెలుసు కుంటూ మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రి గెలిపించుకోవలసిన భాధ్యత మన అందరిదే అని తెలియచేశారు. జగనన్న పేద బడుగు బలహీన వర్గాలకే కాకుండా ప్రతి ఒక్కరిని అభివృద్ధి వైపు నడిపించి ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది అన్నారు అలాగే చేనేత కార్మికులకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంవత్సరానికి ఒకసారి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు అంతే కాకుండా ఆటో కార్మికులకు చేతి వృత్తిదారులకు ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు అందించి నా ఘనత జగనన్నకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్ రెడ్డి గోపాల్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

## గెలిపించండి మీ ఋణం తీర్చుకుంటా

నుండి ప్రతి ఒక్క కుటుంబాన్ని పలకరిస్తూ ప్రజలలోకి వెళ్లి గత ప్రజా వ్యతిరేక పాలనలో ప్రజలు పడిన కష్టాలను వివరిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు,టిడిపి గెలుపు యొక్క ఆవశ్యకతను తెలుపుతూ ముందుకు సాగుతాం అని ఆయన తెలిపారు. గత నలభై సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తున్న చిన్నమండెం మండలం కలిబండ గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ పాలెటమ్మా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ ఆశీర్వాదంతో మండిపల్లి దంపతులు ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఎన్నికల సమయం తక్కువగా ఉన్నందున భేధభావాలు పక్కన పెట్టి టిడిపి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా గ్రామ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ తెలుగుదేశం పార్టీ ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. మండిపల్లి దంపతులకు గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు, తెలుగింటి ఆడపడుచులు హారతులు పట్టి ఆశీర్వదించారు. రాబోవు ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామంటూ మండిపల్లి అభిమానులు డంకా మోగించారు.

## సార్వత్రిక ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి

### మొదటి పేజీ తరువాయి

పులివెందుల మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావు లేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి సిద్దార్ధ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆదేశించారు. బుధవారం పులివెందుల పట్టణం లోని మునిసిపల్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి రెండో దశ వర్క్ షాప్ శిక్షణా కార్యక్రమం లో రానున్న ఎన్నికలకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ క్రిటికల్ క్లిష్టతర సమస్యా త్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధి కారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల డి.ఎస్.పి వినోద్ కుమార్, సి.ఐ లు, ఎస్.ఐ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి పంచాయతీ లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటి



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయితీ జేమ్స్ కొట్టాల్, సుందరయ్య కాలనీ బుధవారం సాయంత్రం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ్రపజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన టిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి.ఈ కార్య క్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, జొన్న వరపు ప్రసాద్ రెడ్డి ,సుబ్బరాయుడు, రాయపాటి దేవదాసు,ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి,ద్వారకా నగర్ కిట్టు శ్రీనివాసులరెడ్డి, గంగా సుధాకర్ యాదవ్, నంగునూరు పల్లె టీగురప్ప, రామకృష్ణ,నాగాయపల్లె బాలకృష్ణ, కుళాయి రెడ్డి ,41 వార్డ్ శూలం శివప్రసాద్,37 పొట్టిపాటి గంగాధర్,36 వార్డ్ కృష్ణారెడ్డి,35 అంపా వదిన నాగ సుబ్బరాయుడు , టి యన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు ,పొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర,33 వార్డ్ ఉస్మాన్,పూల వెంకటేష్,39 వార్డ్ చారి,6 వార్డ్ కమల్ భాష,టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, ప్రజా సంక్షేమమే జగన్మోహన్ రెడ్డి లక్ష్యం

### ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి..



ములకల చెరువు, మేజర్ న్యూస్, మార్చి 6: ములకల చెరువు మండలం లోని పాత ములకల చెరువు పంచాయతీలో బుధ వారం గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో తంబళ్ల పల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి కి ముందుగా మహి ళలు హారతులు తీసి, పూల మాల వేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ధ్యేయం అని ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.వీటిని కుల మతాలకు అతీతంగా అందజేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నా రని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయి లీలా ఉమా మహేష్, ఎమ్మార్వో, ఎంపీడీవో, జడ్పిటిసి, మండల కన్వీనర్, సర్పంచ్లులు, ఎంపీ టీసీలు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల విజేతల కు బహుమతులు



సుండుపల్లి,మేజర్ న్యూస్: ఉన్నతపాఠశాల ల్లో కేరీర్ గైడెన్స్ కార్యక్రమం లో భాగంగా జీకే రాచపల్లి మరియు తిమ్మసముద్రం (ఉర్దూ)ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలు గా నిలిచిన ఆరు మంది కి బహుమతులను మండల విద్యాశాఖ అధికారులు వెంకటేష్ నాయక్, రవి నాయక్లు అందజేశారు. మానవత సంస్థా ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఆరు మంది విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వ హించడం తో విద్యార్థులు అభివృద్ధి లోకి వస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రవీంద్రనాథరెడ్డి, ఆరిపుల్ల, గణపతి, మహబూబ్ బాషా, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ, భీమ్లా నాయక్, ఇస్మాయిల్ ,మణికంఠ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వేముల మండలం పలు ప్రారంభోత్సవాలు

వేముల మేజర్ న్యూస్:వేముల మండలం రేపు ఉదయం అనగా గురువారం ఉదయం 6 గంటలకు మన ప్రియతమ నాయకులు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పలు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు వేముల మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబ శివ రెడ్డి గారు,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి గారు ,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటగా ఉదయం 6 గంటలకు మండలం లోని మబ్బు చింతల పల్లి కి చేరుకొని అక్కడ నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం అలాగే రైతు బరోసా ,విలేజ్ క్లినిక్ లను ప్రారంభిస్తారు అని ,అనంతరం పెద్ద జూటురు గ్రామం కి చేరుకొని అక్కడ గ్రామ సచివాలయం అలాగే రైతు బరోసా ,విలేజ్ క్లినిక్ లను ప్రారంభిస్తారు అని,అనంతరం చాగలేరు గ్రామం కి చేరుకొని గ్రామ సచివాలయం అలాగే రైతు బరోసా ,విలేజ్ క్లినిక్ లను ప్రారంభిస్తారుఅని,అక్కడ నుంచి నల్ల చెరువు పల్లి గ్రామం కి చేరుకొని అక్కడ గ్రామ సచివాలయం అలాగే రైతు బరోసా ,విలేజ్ క్లినిక్ అలాగే గ్రామ సమీపం భైరవేశ్వర స్వామీ గుడి వద్ద నిర్మించిన బ్రిడ్జి నీ అలాగే కొండ పైన పర్యాటక శాఖ అధ్వర్యంలో నిర్మించిన బిల్డింగ్ లను ప్రారంభిస్తారు అని వారు తెలిపారు.కావున వేముల మండలం లోని రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ లు,మాజీ జెడ్పీటీసీ లు, అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు మాజీ ప్రజా ప్రతినిదులు అభిమానులు నాయకులు కార్యకర్తలు కాంట్రాక్టర్లు పాల్గొని ఈ కార్యక్రమం ను విజయ వంతం చేయాలి అని కోరారు.

## నేడు డిగ్రీ కళాశాలలో జాబ్ ఫెస్ట్

### - ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు గురు వారం జాబ్ ఫెస్ట్ నిర్వహిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజ నేయులు తెలిపారు. బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కమిషన రేట్ ఆఫ్ కాలేజీయట్ ఎడ్యూకేషన్ (ఏపిసిసిఇ), నైపుణ్యాభి వృద్ధి సంస్థ, ఎస్కేఆర్ డిగ్రీ కళాశాల కడప ఆధ్వర్యం లో జాబ్ పెస్ట్-2024 ఉంటుం దన్నారు. జాబ్ పెస్ట్ నందు వివిధ కంపె నీలు పాల్గొనున్నట్లు వెల్లడించారు. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న బికామ్, బిఏ, బిఎస్సీ విద్యార్థులు తప్పనిసరిగా హజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## దండు మారమ్మకు ఘనంగా పూజలు



సుండుపల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎర్రమనేనిపాలెం పంచాయతీ కుంటల ముందర తూర్పు భాగాన వేలసి ఉన్న దండు మారమ్మ ఆలయంలో బుధవారం అమ్మ వారికి పూజలు అభిషేకం లు నిర్వ హించినట్లు గ్రామస్తులు తెలి పారు. బుధవారం ఉదయం చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించి నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

## మద్యం సేవించి వాహనం నడపరాదు:ఎస్సై...



కలసపాడు మేజర్ న్యూస్ :బి. కోడూరు మండల పరిధిలోని మైదుకూరు పోరుమామిళ్ల ప్రధాన రహదారి సగిలేరు వద్ద ఎస్ఐ జయరాం బుధవారం వాహనాల తనిఖీ చేశారు. హెల్మెట్, లైసెన్స్ లేని వారికి ఫైన్ వేశారు. ఆయన మాట్లాడుతూ.. హెల్మెంట్ లేనిది వాహనాలు నడపరాదని ఆ విధంగా నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు లైసెన్స్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.

## బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటి



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :నియోజకవర్గ ఉప్పలపాడు, దద్దనాల , కులూరు పంచాయితీ రాజుపాలెం మండలం టిడిపి ఇంచార్జి జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన ప్రవీణ్ రెడ్డి సతీమణి మౌనిక , అక్క హరిత. ఈ కార్యక్రమంలో గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ఈదుల మల్లికార్జున. కే చంద్రశేఖర్ రెడ్డి. పెరుగు నాగ రాజు. జె సుబ్బారెడ్డి జె.నారాయణరెడ్డి. పెరుగు పుల్లారెడ్డి. ఎం శ్రీనివాసులు. నగరి శ్రీనివాసులు. జి హరిబాబు. ఎం సుబ్రహ్మణ్యం. ముద్దం శ్రీనివాసులు. తాటి శ్రీనివాసులు యాదవ్. ముద్దం సుధాకర్. ముద్దం సుబ్ర మణ్యం. ఏ చంటి. పెరుగు చిన్న పుల్లయ్య. జొన్నవరం నారాయణరెడ్డి. జన్న వరం రామ సుబ్బా రెడ్డి. నగరి రాంబాబు. జి హరిబాబు. ముద్దం వెంక టేశ్వర్లు., రాజుపాలెం మండల కన్వీనర్ దని రెడ్డి విశ్వనాథరెడ్డి,మాజీ రాజు పాలెం సర్పంచ్ సాన వెంకట సుబ్బారెడ్డి, వెలవలి పద్మనాభరెడ్డి, నవీన్ రెడ్డి, మాజీ వెంగలాయపల్లె సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి,రాజుపాలెం కిరణ్ కుమార్ రెడ్డి, పొర్లపాడు సౌరెడ్డి, పర్లపాడు చంద్ర, టంగుటూరు ఎంపీటీసీ గుత్తి దస్తగిరి, అర్కట వేముల గడ్డం సత్యం రెడ్డి, ఎల్వి రమణారెడ్డి, చిన్న శెట్టిపల్లె సిద్దయ్య, పరిటాల మహేష్, గాదెగూడు రవికాంత్ రెడ్డి, గోపవం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష , హెూటల్ మధు, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ సుధీకర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానాల చైర్మన్గా రెండవ సారి అవకాశం కలిగించి నందుకు వైయస్ కుటుంబీకులకు రుణపడి ఉంటానని గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ సుదీకర్ రెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్గా పదవీకాలం పొడిగించి నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవి నాష్ రెడ్డికి వైయస్ కుటుంబ సభ్యు లకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని కేవలం పులివెందుల మండల పరిధిలో 22 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయడం జరిగిందని రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు రూపు దాల్చుతాయని, పట్టణ పరిధిలోని ఆలయాల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు రూపొందించి అడిగిన వెంటనే అనుమతులు అందిస్తూ సహకరించడంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సహకారం పులివెందుల ప్రజలు మరువలేరని, ఈ అవకాశం కల్పించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## వడ్డి వ్యాపారి వేధింపులతో మహిళా ఆత్మ హత్యా యత్నం



మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి పట్టణం బసినికొండ జన్మ భూమి కాలనీలో ఘోరం చోటు చేసు కుంది. బాదితురాలి కుటుంబీకులు తాలూకా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు.. కాలనీకి చెందిన షామీర్ భార్య ఎస్. ముబీనా (35) అదే కాలనీకి చెందిన వడ్డి వ్యాపారి పర్వీన్ దగ్గర కుటుంబ అవసరాలకు మూడు లక్షలు అప్పు తీసుకొంది. ఆ అప్పును సకాలంలో చెల్లించలేక పోయిన ముబీన వ్యాపారి పర్వీన్ కు వడ్డీ కట్టుకుంటూ వస్తున్న అసలు వడ్డీ కలిపి రూ. 19.72 లక్షలు చెల్లించాలని బాధించడంతో తీవ్ర మనస్థాపం చెందిన బాధితురాలు. ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకుల గమనించి ఆమెను చికిత్స కోసం వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, ప్రథమ చికిత్సల అనంతరం ఆమె పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి రిఫర్ చేశారు. కుటుంబీకులు ఆమెను తిరుపతికి తరలించారు. కల్వక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి ఆలయ ఈఓగా విశ్వనాథ్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: పవిత్ర పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం నూతన ఈఓగా రామిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా ఆదేశాల మేరకు ఈఓగా విశ్వనాథ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినట్లు పాలక మండలి ఛైర్మన్ కె.వెంకటేష్ వెల్లడించారు. ఈయన సింహాద్రిపురం గ్రూప్ టెంపుల్స్ ఈఓగా పనిచేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేంపల్లెకు బదిలీపై వచ్చారన్నారు. ఈ మేరకు ముందు ఉన్న ఈఓ ఆమూరు శ్రీధర్ కడప నగరంలోని గ్రూప్ టెంపుల్స్ ఈఓగా కొనసాగనున్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఈఓ విశ్వనాథ్ రెడ్డికి స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యుడు పి.అరవింద్, జూ.అసిస్టెంట్ రంగప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణే జగనన్న అరోగ్య సురక్ష లక్ష్యం
### -మండల వైకాపా కన్వీనర్ యదు భూషణ్ రెడ్డి
### - ఎస్ కే ఖాదర్ మొహిద్దీన్



గాలివీడు,మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారని మండల వైకాపా కన్వీనర్ వైస్ ఎంపిపి యదు భూషణ్ రెడ్డి పేర్కొన్నారు. భుధవారం మండల కేంద్రంలోని గాలివీడు పెద్దూర్ రైతు భరోసా కేంద్రం వద్ద మండల వైకాపా మైనార్టీ నాయకులు ఖాదర్ మొహిద్దీన్ (ఎస్ కే ) తో కలిసి నిర్వహించిన అరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆస్పత్రులను ఆధునీకరించి, వైద్య సేవలను మెరుగు పరిచారనీ, దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్య సేవలను ప్రజల ముంగిటకే చేర్చారనీ తెలిపారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్య క్రమాన్ని చేపట్టడం చారిత్రాత్మకంమని అన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రజలకు ఆరోగ్య పరంగా 25 లక్షల వరకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా లబ్ది పొందు తారని అంరు.ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసు కోవాలనీ వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానిక వైకాపా నాయకులు,గ్రామ ప్రజలు తదితురులు పాల్గొన్నారు.

## పాము కాటేసి రైతుకు తీవ్ర అస్వస్థత



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: పొలం పనులు చేస్తున్న రైతును పాము కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైన ఘటన నిమ్మన పల్లి మండలంలో మంగళ వారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం.. మండలంలోని సోమాను పల్లికి చెందిన రామస్వామి (49) వ్యవసాయ పొలం పనులకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో విష సర్పం కాలిపై కాటేసింది. తీవ్ర అస్వస్థతకు గురైన బాధితుని కుటుంబీకులు మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సల అనంతరం తిరుపతికి వెళ్లారు.

## అక్రమంగా కర్ణాటక మద్యం తెస్తున్న వ్యక్తి అరెస్ట్



మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :కర్ణాటక మద్యం అక్రమంగా తెస్తున్న వ్యక్తిని మదన పల్లి తాలూకా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి తాకలుక ఎస్సై రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని పోతబోలు పంచాయతీ, పెద్ద ఉప్పర పల్లికి చెందిన వెంకటరమణ (68) కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా బస్సు లో మదనపల్లికి కర్ణాటక టెట్రా ప్యాకెట్లు 15 తీసు కొని వస్తుండగా, మదన పల్లి బార్డర్ లోని చీకలబైలు సరిహద్దు చెక్ పోస్టులో తనిఖీలో నిందితుడు మద్యంతో పట్టు బడినట్లు తెలిపారు. అనంతరం నిందితున్ని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేసి కేసు నమోదు అరెస్టుచేశామని ఎస్ఐ తెలిపారు.

## ఇన్నోవా సహా 23 వేల విలువైన గోవా మద్యం సీజ్
### పీలేరుకు చెందిన ఐదుగురు నిందితుల అరెస్ట్



మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :కర్ణాటక మద్యం మదనపల్లికి ఇన్నోవాలో తెస్తున్న పీలేరుకు చెందిన ఐదుగురు నిందితులను మదనపల్లె స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి బుధవారం మదనపల్లె సెబ్ సీఐ రమేష్ రెడ్డి కథనం మేరకు వివరాలు .. పీలేరు బోడుమల్లు వారిపల్లికి చెందిన అహమ్మద్ బాష(34), రవీంద్రనాథ రెడ్డి(44), ఫరూక్ (24), కుమార్ నాథ్ రెడ్డి (41), బాలాజీ(39)లు ఇన్నోవాలో రూ. 23వేల విలువైన కర్ణాటక మద్యం అక్రమంగా పీలేరుకు తీసుకొస్తుండగా, మదనపల్లి చీకలపల్లి సరిహద్దు చెక్ పోస్టులో తనిఖీలో నిందితులు మద్యంతో పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన నిందితులను సెబ్ పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ అనంతరం ఐదుగురిపై కేసు నమోదు చేసి అరెస్టుచేశామని సీఐ తెలిపారు..

# వీరభద్రాయా చల్లగా చూడు స్వామీ
## వీరభద్రుని బ్రహ్మోత్సవాల లో పాల్గొన్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి దంపతులు

రాయచోటి,మేజర్ న్యూస్: దక్షిణ కాశీగా పేరొందిన రాయచోటి వీరభద్రుని బ్రహ్మోత్స వాలలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ చైర్మన్ పోలంరెడ్డి విజయ,మున్సిపల్ వైస్ చైర్మన్ దశరధ రామి రెడ్డి, ఈఓ రమణా రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డి కి పూర్ణకుంభ స్వాగతం పలికారు. వీరభద్రస్వామి ,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు గావించారు.

### లోక కళ్యాణం కోసం వీరభద్రుని కళ్యాణం

వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా స్వామి అమ్మవార్లకు శ్రీకాంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో వైభవోపేతంగా బ్రహ్మోత్సవాలు జరుగుతుండడం హర్షణీయమన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.వీరభద్ర స్వామి ఆలయ అర్చకులు ,ఋత్వికులకు దీక్షా వస్త్రాలును శ్రీకాంత్ రెడ్డి దంపతులు అందచేశారు. స్వామి వారి సేవ చేసుకోవడం పూర్వ జన్మల పుణ్యఫలం అని అన్నారు.

### బ్రహ్మోత్సవాలపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆరా

ఈనెల నుండి5 వ తేదీ నుండి ప్రారంభమైన వీరభద్రుని బ్రహ్మోత్సవాలపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆరాతీశారు. అధికారులు, దాతలు, భక్తుల





సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురికినాటి వెంకట్రామి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సురేష్, నాగభూషణం, రత్నాకర్ రెడ్డి, ప్రత్యేక కమిటీ శివ చరణ్, లక్ష్మీ వెంకట ప్రసాద్, మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై భర్త పైశాచిక దాడి

**-భార్య కాళ్ళు, చేతులు విరిగేలా కర్రతో చితక్కొట్టిన దుర్మార్గుడు**

**-.369కోడల్ని కొడుతుండగా అడ్డుకున్న కన్న తల్లిపైన కర్రతో తలపగిలేలా దాడి**

**-ప్రాణాపాయ స్థితికి చేరుకున్నా బాధిత యువతిలి**

**-జిల్లా ఆస్పత్రికి తరలించిన కుటుంబీకులు**

**-ప్రథమ చికిత్స అందించిన వైద్యులు**

**-ఆరోగ్యం కుదుటపడక పోవడంతో తిరుపతి వెళ్లాలని చూచించిన డాక్టర్లు**

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా, మదనపల్లి మండలం, వేంపల్లిలో భార్య పై భర్త ఘాతుకానికి వడిగట్టాడు. మద్యం పూటుగా తాగొచ్చి భార్యపై కర్రతో పైచాసిక దాడి చేసి కాళ్లు చేతులు విర గొట్టాడు. ఘటనకు సంబంధించి మదనపల్లి తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వేంపల్లిలో కాపురం ఉంటున్న బైగారి సుబ్బిరెడ్డి కుమారుడు మదన్ మోహన్ నాయుడు పూటుగా మద్యం తాగి వచ్చి భార్య అనూష(30) తో గొడవ పెట్టుకున్నాడు. గొడవలు అగ్రహించిన భర్త కర్ర తీసుకుని భార్య అనూష పై విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో బాధితురాలికి రెండు కాళ్లు రెండు చేతులు విరిగి పోవడమే కాకుండా తలకు బలమైన గాయాలు కావడంతో ఆమె కేకలు పెట్టడం అత్త రెడ్డమ్మ విని వెంటనే వెళ్లి కోడలిని కొట్టకుండా కొడుకును



అడ్డుకొంది. కన్న తల్లి అని కూడా చూడకుండా ఆమె పైన మదనమోహన్ నాయుడు కర్రతో విచక్షణ రహితంగా దాడి చేసి చేయి విరిచి తల పగలగొట్టాడు. ఘాతుకానికి వడిగట్టడం స్థానికులు గుర్తించి వెంటనే బాధితులను 108లో మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. అయితే ప్రథమ చికిత్సల అనంతరం అనూష పరిస్థితి విషమించడంతో డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు. ప్రభుత్వాసు పత్రిలోనే ఆమె అత్త రెడ్డెమ్మ చికిత్స పొందుతోంది. సమాచారం అందుకున్న మదనపల్లె తాలూకా సీఐ శేఖర్ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# రాబోయే ఎన్నికల్లో భూపేష్ రెడ్డిని గెలిపించండి తల్లి సరస్వతమ్మ

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డి గెలిపించాలని ఆయన తల్లి సర్వస్వతమ్మ భార్య జ్యోతి మ్మ తెలి పారు బుధవారం జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వ హించారు అనంతరం జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి గారి తల్లి సరస్వతమ్మ,భార్య జ్యోతమ్మ,ఈ సందర్భంగా సరస్వతమ్మ మాట్లాడుతూ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచా రన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా



పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పి యువతను మోసం చేశారన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో భాగ్యమ్మ, దేవమ్మ, మరియమ్మ, వెంకటలక్ష్మి, మల్లికార్జున, సయ్యద్, తిరుమల కొండు, కలందర్, మహబూబ్ బాషా, షబ్బీర్, ఫరాజ్, సంతోష్, నాగ మోహన్, నాని, పుల్లన్న, దాదా కలందర్, మదర్ వలి, సర్దార్, శ్రీనివాసులు, నాయబ్, పురు షోత్తం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు ప్రారంభించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ :న్యూస్ స్థానిక మండల పరిధిలో నంగనూరు పల్లెలో ఒక కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయ భవనం, మహిళా డైరీ సహకార సంఘ భవనం, రైతు భరోసా కేంద్ర భవనం, వైయస్సార్ విలేజ్ క్లినిక్ కేంద్ర భవనాలను బుధవారం సాయంత్రం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రమ అభివృద్ధి చెందుతుంది అని పూర్తిగా నమ్మిన ప్రభుత్వం తమ ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రామాలలో కావలసిన మౌలిక వసతులను పూర్తిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 30 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో నిర్మించిన శ్రీరామ లింగేశ్వర స్వామి కళ్యాణమండపం ను ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ శావలి లక్ష్మీదేవి, పొద్దుటూరు మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మార్కెట్ మాజీ చైర్మన్ యాలం శంకర్ యాదవ్, మంజునాథ శర్మ,ఎమ్ పి టి సి సంధ్య, కల్లూరు నాగేంద్ర రెడ్డి ఇతర ఎంపీటీసీలు వైకాపా నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు...



ములకలచెరువు, మేజర్ న్యూస్, మార్చి 6:తంబళ్ళపల్లె నియోజకవర్గం కురబలకోట మండలంలో బుధవారం తంబళ్ళపల్లె నియోజకవర్గ టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి విజయ సంకల్ప ప్రచార యాత్ర నిర్వహించారు. విజయ సంకల్ప ప్రచార యాత్రలో భాగంగా కురబల కోట మండలం లోని కొమ్మగోవిందపల్లి , యర్రమద్దివారిపల్లి, మరియు కాలని, మట్లివారి పల్లి, పిచ్చలవాండ్లపల్లి, రాగిమానిపల్లి, నడింపల్లి గ్రామాల్లో పర్య టించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామాల నుంచి అనేక కుటుంబాలు వైఎస్ఆర్సీపీ నుంచి టీడీపీలోకి చేరారు.వారిని దాసరిపల్లి జయచంద్రారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన పార్టీల కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్నది టీడీపీ జనసేన ప్రభుత్వమే అని తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధికై కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్క కార్యకర్త కు పార్టీ అండగా వుంటుంది అని తెలిపారు. అనంతరం బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాల పంపిణీ చేసారు . ఈ పర్యటనలో పలువురు పట్టు రైతులను కలిసారు పట్టు పురుగులు పెంపకం లాభనష్టాలు మార్కెటింగ్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, టిడిపి మండల కన్వీనర్ వై జి సురేంద్ర, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, టీడీపీ జనసేన పార్టీల రాష్ట్ర , నియోజకవర్గ, మండల మరియు గ్రామ స్థాయి ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేము సిద్ధం - మా బూత్ సిద్ధం

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా బూత్ కమిటీలు అనుసరించాలి



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల బయమ్మ తోట సచివాలయం పరిధిలోని 109,110,& 115 పోలింగ్ బూత్ పరిధిలోని బూత్ కమిటీలోని బూత్ కన్వీనర్లతో ,సభ్యులతో మేము సిద్ధం – మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్ హాయ్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్ ,జెసిఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా బూత్ కమిటీలు అనుస రించాల్సిన వ్యూహాలను దిశా నిర్దేశం చేయడం జరిగింది. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు యార్వ వెంకట సుబ్బయ్య, నూరుల్లా, కౌన్సిలర్లు ఖాదర్ భాష, కాంతమ్మ, రాజశేఖర్ రెడ్డి, డేనియల్ , బూత్ కమిటీ కన్వీనర్లు రాజా హరి తదితరులు పాల్గొనడం జరిగింది

# నాటు సారా తరలిస్తున్న నిందితుడు అరెస్ట్



మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిషేధిత నాటు సారా అక్రమంగా తరలిస్తున్న ఓ నిందితున్ని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి తాలూకా ఎస్సై వెంకటేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం నార్మాకుల తండాకు చెందిన సంతోష్(30) అక్రమంగా 20 లీటర్ల నాటుసారా తీసుకుని మదనపల్లికి వస్తుండగా మార్గమధ్యంలోని కొత్తపల్లి హంద్రీనీవా కాలువ వద్ద నిందితున్ని అదుపులోకి తీసుకున్న మన్నారు. సారా సి చేసి స్టేషన్కు తరలించి విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

## జాతర కలిసికట్టుగా జరుపుకోవాలి మద్యం అమ్మితే జైలుకు పంపుతాం

### ఎస్సై చంద్రమోహన్



వీరబల్లి, మేజర్ న్యూస్: వీరవల్లి మండలం మట్లి గ్రామపంచాయతీ వడ్డీ పల్లెలో శనివారం జాతర నిర్వహిస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర కలిసికట్టుగా జరుపుకోవాలని ఎస్సై చంద్రమోహన్ గ్రామస్తులకు తెలియజేశారు. గ్రామంలో మద్యం అమ్మకాలు జరిగితే వారిని జైలుకు పంపుతామని తెలిపారు గ్రామస్తులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహిస్తాం ఆలయ చైర్మన్ మురికి నాటి రెడ్డయ్య



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్: లక్కిరెడ్డి పల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి చైర్మన్ గా మురికి నాటి రెడ్డయ్య ఆలయం లో అమ్మవారి సన్నిధిలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 12 13 తేదీల్లో జాతర లో ఎటువంటి అవాంఛ నీయ సంఘ టనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుం టామని వార న్నారు. ఈ నెల జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాతరను దిగ్విజయంగా నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు.ప్రమాణస్వీకారం కు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు రామయ్య, సమరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ, ఆలయ ఈవో రవీంద్ర రాజు,సిబ్బంది గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి - ఎంపీ, ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నంగునూరు పల్లె గ్రామంలో సచివాలయ భవనం, మహిళా డైరీ సహకార సంఘ భవనం, రైతు భరోసా కేంద్ర భవనం, వైయస్సార్ విలేజ్ క్లినిక్ కేంద్ర భవనాలను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుంది అని పూర్తిగా నమ్మిన ప్రభుత్వం తమ ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రామాలలో కావలసిన మౌలిక వసతులను పూర్తిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే రాజమల్లు శివప్రసాద్ రెడ్డి 30 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో నిర్మించిన కళ్యాణమండపాన్ని కూడా వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చావలి లక్ష్మీదేవి, పొద్దుటూరు మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, వైకాపా నాయకులు కల్లూరు నాగేంద్ర రెడ్డి ఇతర ఎంపీటీసీలు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం జగన్ ది నియంత పాలన

## అఖండ మెజారిటీతో టిడిపి అధికారంలోకి

## అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్ రాజు

సుండుపల్లె: మేజర్ న్యూస్: గత 40 సంవత్సరాలుగా బీసీలకు పెద్దపీట వేసిన ఘనత టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. బుధవారం సుండుపల్లె మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో నియంత పాలనకు చెరలేపారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని రాష్ట్ర ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని తెలియజేశారు. వైసీపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. జగన్ పాలనలో సుమారు 350 మందికి పైగా బీసీలను హత్య చేశారని పేర్కొన్నారు. బీసీల కోసం టిడిపి జనసేన ఉమ్మడిగా ప్రకటించిన సంక్షేమ పథకాలు చారిత్రాత్మకంగా నిలిచిపోతాయన్నారు. ఆర్థికంగా రాజకీయంగా బీసీలకు అండదండగా తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు టిడిపి ప్రభుత్వం కల్పిస్తే 10 శాతం రిజర్వేషన్లు జగన్ తగ్గించారని అన్నారు. కులాల వారిగా మతాలవారీగా బటన్ నొక్కి రాష్ట్ర ప్రజలను వంచించారని ఎద్దేవా చేశారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక ఆంధ్రుడు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని



ఛీకొడుతున్నారని, రానున్న ఎన్నికల్లో వైసిపి ఓటమి తప్పదన్నారు. మరో వారం పది రోజుల్లో ఎన్నికల కోడ్ రావచ్చని, ప్రతి ఒక్కరూ టిడిపికి అండగా నిలవాలని, టిడిపి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల మహిళా అధ్యక్షురాలు రెడ్డి రాణి, వీరబల్లి టిడిపి మండల అధ్యక్షుడు భాను గోపాల్ రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్బరామరాజు, ప్రసాద్ రాజు, ఎల్.వి రమణ, గ్రామ అధ్యక్షుడు సుబ్బారామ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంతిటి కల నెరవేర్చిన సీఎం జగన్

పేదవాడి సొంతింటి కలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెర వేర్చారని ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్య క్రమంలో భాగంగా ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా 13,000 మంది లబ్దిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత ఇంటి కల ప్రతి పేదవాడి కలని ఈ ప్రభుత్వం హయాంలో పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేదల ఇంటి స్థలాల విషయంలో ఎన్నో మోసాలు జరిగేవని కానీ ఇప్పుడు ఇంటి పట్టాల కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా అవినీతి రహితంగా ప్రతి పేదవాడు లబ్ధి పొందే విధంగా కుల, మత, వర్గ పార్టీలకతీతంగా సచివాలయం, గ్రామ వాలంటీర్ల ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి కుటుంబానికి అందిస్తూ బిడ్డ పుట్టిన వెంటనే ఘోరముద్దతో మొదలైన పథకాలు పాఠశాలకు వెళ్లిన వెంటనే అమ్మ ఒడి రైతులకు రైతు భరోసా కాపు కులంలో పేద మహిళలకు కాపు నేస్తం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులములో పేదవారైన కుటుంబాలకు వారింట్లో మహిళ 45 సంవత్సరాల నుండి జగనన్న



చేయూత కింద 18,750 ఇవ్వడం ఎవరికైనా ఆరోగ్యం బాగా లేకపోతే వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి దాదాపు 25 లక్షల వరకు ఎలాంటి రుసుము లేకుండా చికిత్స చేయిస్తున్న ఘనత మన జగన్కు చెందు తుందని అలాగే రైతుకు రైతు భరోసా అగ్రకులంలో కూడా పేదవారు ఉంటారని వారిని ఆదుకోవాలని ఈబీసీ నేస్తాన్ని ప్రవేశపెట్టి తన దృష్టిలో అందరూ సమానులేనని పేదవాడికి న్యాయం చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్లు పాతకోట బంగారు రెడ్డి, సి. ఎస్ ఖాజామోహిద్దీన్, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఏపీపీఎస్సీ బోర్డ్ మెంబర్ నిమ్మకాయల సుధాకర్ రెడ్డి, జడ్పీటీసీ జేష్టాది శారద, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిటిఎంలో అమానుష ఘటన - మూగ,చెవిటి అమ్మాయి ఇళ్లు ఆక్రమణ



మదనపల్లె, మేజర్ న్యూస్ : మండలంలోని సిటిఎం పంచాయతీలో అమానుష ఘటన చోటు చేసుకుంది. రజిత అనే మూగ, చెవుడు అమ్మాయి స్థానికంగా నివాస ముండేది. ఆమెకు ఎవరు లేక పోవడంతో 9కొందరు దౌర్జన్యంగా ఇంటి నుండి బయటకు పంపి ఇల్లు ఆక్రమించు కున్నారు. రజిత తల్లి దండ్రులు 7 సంవత్సరాల క్రితం మృతి చెందారు. అక్క ఎక్కడికో వెళ్లి పోయింది. తమ్ముడు తాగు బోతు, ఇంటికి రాడు.ఇదే అదనుగా రజిత ఒంటరి తనాన్ని అదునుగా చేసు కుని సమీప బంధువులు ఇంటిని ఆక్రమించి, ఇంటిలోని వస్తువులు బయట పడేసి ఇంటికి తాళం వేసి రజితను బయటకు గెంటి వేశారు. అమ్మాయి ఇంటి ఎదురుగా కుర్చోని రోదిస్తూ వుంది.పోలీసులు రజితకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ సకాలంలో పంపిణీ చేస్తాం... ఎస్ ఈ కృష్ణారెడ్డి..



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, మార్చి 6: తంబళ్లపల్లె మండలంలో బుధవారం విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వ్యవసా యానికి పగటిపూట విద్యుత్ సరఫరాకు సాధ్యా సాధ్యాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రైతులకు పంట సాగుకు ఇస్తున్న విద్యుత్ సరఫరాపై ఆరా తీశారు. మండలం లో పగటిపూట ఐదు గంటలు రాత్రి పూట రెండు గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని అదే విధంగా సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూస్తున్నట్లు చెప్పడంతో ఎస్ ఈ ఇన్చార్జి ఏఈ శేషు తోపాటు సిబ్బందిని ప్రశంసించారు. . అదేవిధంగా విద్యుత్ చార్జీల వసూళ్లలో అలక్ష్యం వహించరాదని సకాలంలో బిల్లులు చెల్లించేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట ఈ ఈ యుగంధర్, డిప్యూటీ ఈఈ రుక్మానంద బాబు, ఏ ఈ శేషుబాబు, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు - సాదరంగా ఆహ్వానించిన జయచంద్రారెడ్డి

8కురబలకోట,మేజర్ న్యూస్ : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జోరు పెంచుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం కురబలకోట మండలంలో టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా మట్లివారిపల్లె గ్రామ పంచాయతీలో గ్రామాల్లో 30 కుటుంబాల వారు వైస్సార్సీపీ నుండి టీడీపీలోకి చేరారు. వీరందరికీ దాసిరిపల్లె జయచంద్రా రెడ్డి  కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రతి కార్యకర్త కలసికట్టుగా పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో రామిగానీపల్లె కు చెందిన శ్రీరాములు రెడ్డి,రఘునాథ్ రెడ్డి,అమరనాథ్ ,రెడ్డి శేఖర్ ,వెంకటరమణ రెడ్డి,కృష్ణమూర్తి, బయ్యరెడ్డి,ప్రతాప్ రెడ్డి,రేవంత్ ,శ్రవణ్,ఉమాపతి రెడ్డి,భార్గవ్,సిద్దారెడ్డి,అమరనాథ్,సదాశివ,రమణ, లక్ష్మీనారాయణ, భాస్కర్,శ్రీనివాసులు,మధులు



ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,మండల కన్వీనర్ సురేంద్ర,తెలుగు యువత అధ్యక్షుడు నియోజకవర్గం శ్రీనాథ్ రెడ్డి,పార్లమెంట్ కార్యదర్శి మోహన్ రెడ్డి,సిద్దారెడ్డి,రెడ్డప్ప రెడ్డి,చిన్నారెడ్డి,మోహన్ రెడ్డి,డి.ఆర్.వెంకట్రమణా రెడ్డి,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానం



వేంపల్లె మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కడప జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డికి సన్మానం చేశారు. బుధవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా జిల్లాలోని గౌడ సంఘం డైరెక్టర్లు, సభ్యులు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ లోకి చేరిన మాజీ ఎమ్మెల్సీ సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డిని తమ సంఘం సభ్యులందరూ కలిసి అభినందనలు తెలిపామన్నారు. మంచి ఆదరణ, ఆప్యాయత కలిగిన సతీష్ రెడ్డి వైఎస్సార్‌సీపీలోకీ రావడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహగౌడ్, శేషయ్యగౌడ్, సంజీవ కుమార్ గౌడ్, విజయభాస్కర్ గౌడ్ తదితర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - మాజీ ఎమ్మెల్సీ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి

### - మండల బూత్ లెవల్ కమిటీ సమావేశం




వేంపల్లె మేజర్ న్యూస్: వైఎస్ఆర్సీపి ప్రభుత్వం నవరత్నాల ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్సీ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఉర్దూ షాదిఖానలో మండల జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ లెవల్ కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అమ్మఒడి, విద్యా-వసతి దీవెనలు, నాడు-నేడు, విద్యాకానుకు, జగనన్న గోరుముద్ద, వైఎస్ఆర్ చేయూత, ఆసరా, అర్హులందరికీ ఇళ్లు, వైఎస్ఆర్ ఫించన్లు, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, డ్వాక్రా రుణాలు, సున్నావడ్డీ రుణాలు తదితర సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, వైస్ ఎంపిపిలు గజ్జల రమణమ్మ, బాబాషరీఫ్, హజ్ కమిటీ డ్కెరెక్టర్ మునీర్, ఏపిఎండిసి డైరెక్టర్ సల్మా, వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్, ఎంపిటిసిలు, సర్పంచులు, బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కు ఘన నివాళులు

### ఓపికున్నంత కాలం వైకాపాకే సేవచేస్తా

### మాజీ ఎమ్మెల్సీ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధికి మాజీ ఎమ్మెల్సీ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి ఘన నివాళులర్పించారు. బుధవారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకుని సమాధి వద్ద పూలమాల, పుష్పాలతో నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించుకున్నారు. జోహార్ వైఎస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన సందర్భంగా మొదటి సారిగా దివంగతనేత వైఎస్ఆర్ కు నివాళులర్పించామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికీ అత్యంత నమ్మకంతో సాయశక్తులా పనిచేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎం జగన్ కు అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం టేకురుపేట గ్రామంలో బుధవారం19 లక్షలతో గ్రామపంచాయతీ నందు పంచాయతీ కాంప్లెక్స్ మరియు 5 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ మరియు తిమ్మారెడ్డి పల్లె గ్రామంలో హెల్త్ క్లినిక్, రామాలయం గుడి కి శంకుస్థాపన, రాజాసాయిపేట గ్రామంలో ఆర్.బి.కె కేంద్రం, వాటర్ ప్లాంట్, విలేజ్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో  ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి , ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఎంపీపీ సి.బాష, రాజశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , టేకురుపేట సర్పంచ్ రమణారెడ్డి, రాజాసాయిపేట సర్పంచ్ జనార్దన్ రెడ్డి, తిమ్మారెడ్డి పల్లె సర్పంచ్ బీరం ఉమా మూడు గ్రామాల వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు  పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వాడవాడలో ప్రజాపోరు కార్యక్రమం



మైదుకూరు మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు గారి ఆధ్వర్యంలో ప్రజా పోరు కార్యక్రమం మైదుకూరు నందు. శివ సూర్య స్కూల్ వీధులు, శ్రీ రామ్ నగర్ వీధి మూల బాట వీధులు నందు ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూమైదుకూరు పట్టణ ప్రజలు బిజెపి కార్య కర్తలు అభిమానులు ఇంటి ఇంటికి వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ  చేసిన  అభివృద్ధి గురించి,ప్రజల కు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఈ కార్యక్రమంలో వివరించడము జరిగింది.  ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు రామకృష్ణ రాజ మోహన్ రెడ్డి , దేవేంద్ర  , కిషోర్, శేఖర్ రెడ్డి, కె.పి హరీ రాయల్, శీను, బాలయ్య, పాల్గొన్నారు.

## కమలాపురం అభివృద్ధికి నాంది పలికింది నాన్న

### వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

### కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి..



కమలాపురం మేజర్ న్యూస్: కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి నాంది పలికింది కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అని ఎమ్మెల్యే కుమార్తె డాక్టర్ రమ్యత రెడ్డి అన్నారు, మరొకసారి నాన్న రవీంద్రారెడ్డినిఎమ్మెల్యేగా గెలిపించండి అంటూ కమలాపురం మండల పరిధిలోని పొడదుర్తి గ్రామం సచివాలయం పరిధిలో ఎర్రబల్లి గ్రామం నందు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి, గ్రామంలోని గడపగడపకు వెళ్లి ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మేలు జరిగింది అని తెలిపారు, రాష్ట్రంలో పెత్తనం  దారులు లేకుండా అర్హత గల ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా సంక్షేమం లభించిందని తెలిపారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నా మరింత అభివృద్ధి చెందాలన్నా మళ్లీ వైసీపీ అధికారంలోకి రావాలన్నారు, కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి నాంది పలికింది నాన్న కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అని ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి నాన్నను మళ్ళీ గెలిపించాలని కోరారు, వైసిపి  ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డికి, ఎమ్మెల్యే రవీంద్ర రెడ్డికి  ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని పేర్కొన్నారు,

# అన్ని వర్గాలకు అండగా ముక్కా ఫౌండేషన్





ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గం లో అన్ని వర్గాలకు అండగా ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ నిలబడుతుంది. సమాజ సేవలో ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రుపానంద రెడ్డి తో పాటు ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ముందుకు వెళ్తున్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపద బాంధవిగా ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అడుగడుగున నిలుస్తూ, దేవాలయాల అభివృద్ధి ఆధ్యాత్మికతకు అధిక ప్రాధాన్యతనిస్తూ, పేదలకు అండగా ఉంటూ, ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ బరోషా ఇస్తున్నారు. ఓబులవారిపల్లి నడిబొడ్డునున్న నాగదేవతకు మరియు పున్నటివారిపల్లి టంగుటూరి శ్రీనివాసులురెడ్డి నిర్మించిన శివాలయం నిర్మాణ అభివృద్ధి కొరకు హామీ ఇచ్చారు. అనంతరం పంచర్ల రవి భార్య పెరాలసిస్ తో బాధపడుతూ ఉండడంతో ఆమెకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించి ప్రజలు మనసులు గెలుచుకున్నారు. మంచి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గంలో అందరికీ ఆప్తులయ్యారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయడం, పార్టీలతో మతాలతో సంబంధం లేకుండా అందరికీ చేయూత అందిస్తున్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లోనూ అనేక సమాజ సేవలో పాల్గొంటూ విద్య ,వైద్యానికి, రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొమురు శ్రీనివాసులు రెడ్డి ,కొమురు మల్లిఖార్జున రెడ్డి ,పూనాటి వాసుదేవ రెడ్డి, టంగుంటూరి శ్రీనివాసులు రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి ,బండి రమణ, ముక్కావారిపల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్ ,గౌతమ్ కార్తీక్ రెడ్డి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# సకల పాప హారణం- సిద్ధ లింగేశ్వరుడి దర్శనం



చక్రాయపేట- మేజర్ న్యూస్: పులివెందుల మండలం కణంపల్లి సమీపంలో నామాల గుండు వద్ద వెలసిన సిద్ధ లింగేశ్వరుడి దర్శనం సకల పాప హరణమని భక్తులు భావిస్తారు. థియేటర్ శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో 8 తేదీ శుక్రవారం సిద్ధ లింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా తెలిపారు. శివరాత్రి రోజున ప్రతి ఏటా మాదిరిగానే ఈ దఫా కూడా హత్తులకు అన్నదానం, రాత్రికి రంగస్థలం నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

**సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయ సంక్షిప్త చరిత్ర**

పులివెందుల నుంచి కదిరి వెళ్లే మార్గంలో కనం పల్లె గ్రామం ఉంది. ఆ గ్రామానికి అల్లంత దూరంలో ప్రకృతి అందాల నడుమ పాలకొండ లోయలో వెలసి భక్తుల కొంగుబంగారమైన నామాల గుండు సిద్ధ లింగేశ్వర స్వామి యుగ యుగాలుగా భక్తుల కోర్కెలను సిద్ధింపజేయుటచే సిద్ధ లింగేశ్వర స్వామి ప్రసిద్ధి పొంది ఉన్నారు. దేవాలయమున్న పాలకొండనే మలయప్ప కొండగా పిలవడం ద్వారా మల్లేశ్వరుడిగా కూడా దేవుడిని భక్తుల ఆరాధిస్తున్నారు.

**దేవాలయ ప్రాశస్తము**

నామాల గుండు దగ్గర నుండి వంద మెట్లు ఎక్కి వచ్చిన సిద్ధ లింగేశ్వర స్వామి దర్శనమిస్తారు. దేవాలయ పై భాగమున శిలా పేట్ నుండి ఆకాశ గంగ పేరుతో నిత్యము నీటి ధార శివాలయముపై బడి అక్కడి నుండి నందీశ్వరుడి నోటి ద్వారా కొలనులో పడుతోంది. ఆ కొలనులోని నీటిలో నీటిని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారు. సంతానం లేనివారు, రోగ పీడితులు, కుటుంబ సౌఖ్యాలను ఆశించేవారు, నీటిని సేవిస్తారు. నీటిని సేవించిన సమస్త పాపాలు తొలగి శుభాలు కలుగుతాయని భక్తులందరూ భావిస్తారు. దేవాలయానికి పై భాగంలో తేనెటీగలు ఉన్నాయి. ఈ తేనెటీగలు పరిశుభ్రంగా రాని వారిని బాదిస్తాయని భక్తులు చెబుతున్నారు. భక్తులు స్నానమాచరించడానికి వీలుగా ఎల్లవేళలా దక్షిణ భాగము నుండి ఉత్తర భాగమునకు నీరు ప్రవహిస్తుంది. సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయానికి ఎంతనే పార్వతమ్మ గుడి పక్కనే నవగ్రహ మండపము ఉన్నాయి. అలాగే హిందీ భాగమున ఆంజనేయ స్వామి గుడి, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం కూడా ఉంది. శివరాత్రి పర్వదినం రోజున భక్తులందరూ హాజరై స్వామివారి కృపకు పాత్రులవ్వాలని లక్ష్మీనారాయణ కోరారు.

# శ్రీరాముల విగ్రహ ప్రతిష్టల పాల్గొన్న భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం లో శ్రీ రాములవారి విగ్రహ ప్రతిష్టక కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి నిర్వహించారు జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి అనంతరం ఆలయ కమిటీ వారు భూపేష్ రెడ్డి ని సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో బాగుండాలని ఆ శ్రీరామచంద్రమూర్తిని కోరారు రైతులందరూ వర్షాలు రాబోయే రోజుల్లో బాగా పడి పంటలు పండించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాబట్టి ఆ దేవుని దయవల్ల వచ్చే సంవత్సరం వర్షాలు బాగుపడతాయని రైతులందరూ పంటలు బాగా పండించుకొని చల్లగా ఉండాలని ప్రజలను రైతులను కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు

# బీసీల సమగ్రాభివృద్ధే టిడిపి లక్ష్యం - బత్యాల

## 50 సంవత్సరాలకే పింఛన్ – 34 శాతం రిజర్వేషన్



రాజంపేట మేజర్‌న్యూస్ : బీసీల సమగ్రభివృద్దే, సాధికారతే టిడిపి లక్ష్యమని, వారి అభ్యున్నతి కొరకు తెలుగు దేశం పార్టీ సదా కృషి చేస్తుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బత్యాల చెంగలు రాయుడు తెలియజేశారు. బుధవారం బత్యాల భవన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం గుంటూరు జిల్లాలోని నాగార్జున యూనివర్సిటీ సమీపంలో జరిగిన బిసి గర్జన సభ విజయవంతమైనదని అన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకి పింఛన్ అమలు చేయడమే కాక, రూ 4 వేలు వరకు పింఛన్ పెంపుదల నిర్ణయం హర్షనీయమని అన్నారు. బీసీలపై దాడులు, దౌర్జన్యాలు నుండి రక్షణ కొరకు ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. బీసీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా ఐదేళ్లలో ఒకటిన్నర లక్ష కోట్లు ఖర్చు చేసి ఆ నిధులు కేవలం బీసీలు మాత్రమే వినియోగించుకునేలా చట్టపరమైన చర్యలు తీసుకోవడం, స్థానిక సంస్థలలో గతంలో ఉన్న 34 శాతం రిజర్వేషన్లు తిరిగి పునరుద్ధరించడం, చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కోసం కేంద్రానికి తీర్మానం పంపడం, అన్ని సంస్థలు మరియు నామినేటెడ్ పదవులలో 34 శాతం రిజర్వేషన్ అమలు చేయడం, తక్కువ జనాభాతో ఎన్నికలలో పోటీ చేయలేని వర్గాలకు కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం, జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి దామాషా ప్రకారం నిధులు కేటాయించి ఆర్థిక అభివృద్ధికి, ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరించడం, జగన్ రెడ్డి రద్దు చేసిన ఆదరణ వంటి 30 పథకాలను తిరిగి పునరుద్ధరణ చేసి రూ 5 వేల కోట్లతో పరికరాలు ఇవ్వడం, పారిశ్రామిక ప్రోత్సాహకాలు పునరుద్ధరించడం, రూ 10 లక్షలతో చంద్రన్న బీమా పునరుద్ధరణ, లక్ష పెంపుతో పెళ్లి కానుక, చట్టబద్ధంగా కుల గణన, శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం, విద్య పథకాలు అన్ని తిరిగి పునరుద్ధరణ చేయడం వంటి అద్భుతమైన పథకాలతో బీసీల సమగ్రాభివృద్ధికి టిడిపి కట్టుబడి మ్యానిఫెస్టో ప్రకటించడం కేవలం తెలుగుదేశం పార్టీకే చెల్లుతుందని అన్నారు. బీసీ భవనాలతో పాటు ఏడాదిలోపే కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేసి బీసీల సంక్షేమం, సమగ్రాభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు బీసీలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ప్రారంభమైన రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులు



రైల్వే కోడూర్, మేజర్‌న్యూస్ : ఎన్నో సంవత్సరాలుగా రైల్వే కోడూరులో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి లేక దాదాపు 21 గ్రామాలు ప్రజలు ఇక్కట్లు కురవుతున్న సందర్భంలో పలు సందర్భాలలో రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఉన్నత అధికారులకు తెలియజేసి ఎట్టకేలకు గత రెండు రోజులుగా అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణ ప్రజలు ఒకింత హర్షాతిరేకలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంలో గతంలో హామీలు ఇచ్చిన సందర్భానికి ఈ దఫా పనులు ప్రారంభం రావడం ఇచ్చిన మాట కోసం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పనులను బుధవారం రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, లీగల అడ్వైజర్ ఆర్ సి సురేష్ బాబు, సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ తోట శివ సాయి, పట్టణ కన్వీనర్ రమేష్, యజ్ఞం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు..

## ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శిగా టి. కమల్ (10 టీవీ), డి. శ్రీనివాస్ (ప్రైమ్ 9 టివి) ఉపాధ్యక్షుడు పి. బాలయ్య, (ఏబీఎన్ టీవీ), జాయింట్ సెక్రెటరీ జి. కేశవరెడ్డి (వార్త), జి. భాస్కర్ ట్రెజరర్ (రాజ్ న్యూస్), గౌరవ అధ్యక్షులుగా గురివిరెడ్డి (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై ఎంతో ఎంతో నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరమని , అలాగే మాపై పెట్టిన బాధ్యతలు యూనియన్ అభివృద్ధి కోసం మా వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, రామ్మోహన్ రెడ్డి, యం.సి రమణ, పొదిలిషరీఫ్, భాస్కర్, రమణారెడ్డి, నీలం శ్రీనివాసులు, రాజు, శ్రీకాంత్, నాగ రాజు, కృష్ణారెడ్డి, దాదా పీర్, తదితర విలేకరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలు పేరుతో కరపత్రాల విడుదల



రాజంపేట మేజర్‌న్యూస్: మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను గణాంకాలతో సహా ముద్రించిన కరపత్రాలను రాజంపేట పట్టణ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి మండే అబూబకర్ బుధవారం తమ కార్యాలయంలో విడుదల చేశారు. గత ఐదేళ్లలో ముస్లింలకు రాజకీయ ద్రోహం చేశారని, రాజకీయ ద్రోహిగా మారిన జగ్గు బాయిఅని ముద్రించిన పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సలహాదారుడు నాసర్ బాష,పట్టణ తెదేపా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. కరీం, మైనారిటీ నాయకులు అష్రఫ్ ఖాన్,అబ్దుల్ వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల, మేజర్ న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ముఖ్యమంత్రి ప్రారంభించబోవు అభివృద్ధి పనులను మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పర్యవేక్షించారు. వాటిలో భాగంగా బుధవారం బైపాస్ రోడ్ లోని కొత్తగా నిర్మించిన వైయస్ జయమ్మ కాంప్లెక్స్ ని మరియు తదితర ప్రాంతాలను మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ సార్, మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి మరియు సిబ్బంది తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెలలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నటువంటి నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోవు పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, మున్సిపల్ సిబ్బందికి సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు అందిస్తూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా**



మదనపల్లె,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదల పక్షపాతిని, వైకాపా ప్రభుత్వంలోనే నిరుపేదలకు సొంతింటి కల సాకారమైందని అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ కరీముల్లా పేర్కొన్నారు.బుధవారం స్థానిక మదనపల్లి మునిసిపాలిటీ 14వ వార్డు శేష్ మహాల్ థియేటర్ నందు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను వార్డు కౌన్సిలర్ షేక్ షబానాతో కలసి పంపిణీ చేశారు.ఈ సందర్బంగా జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ కరీముల్లా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఉండరాదన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి అర్హులైన వారి అందరికీ ఇంటి పట్టాలు,పక్కా గృహాలను మంజూరు చేసి కొత్తగా జగనన్న కాలనీల పేరుతో ఊళ్ళనే నిర్మించడం జరుగుతోందని వెల్లడించారు.అనంతరం సిద్ధం కార్యక్ర మంలో భాగంగా పోస్టర్లు,బ్యాడ్జ్ లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గృహ సారథులు,వార్డు కన్వీనర్లు,బూత్ ఏజంట్లు,వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాజధాని తరలింపు నిర్ణయం వైకాపాకు మరణశాసనం

వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్ర రాజధానిని అమరావతి నుండి విశాఖకు తరలించాలన్న సిఎం జగన్ నిర్ణయం, వైకాపాకు మరణశాసనం అవుతుందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజధాని తరలింపు నిర్ణయంలో ఏ ప్రాంతంవారు కూడా హర్షించడం లేదన్నారు. రాజధాని విశాఖకు వస్తే ప్రశాంతమైన ఉత్తరాంధ్ర అశాంతిమయం, మాఫియామయం అవుతుందని ఉత్తరాంధ్ర ప్రజలు భయపడిపోతున్నారని తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయవద్దని, ఉత్తరాంధ్ర సృజలస్రవంతిని పూర్తి చేయమని, విశాఖమెట్రో, రైల్వేజోన్ ఏర్పాటు చేయమని ఉత్తరాంధ్ర ప్రజలు కోరుతున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయమని గోదావరి జిల్లాల ప్రజలు అడుగుతున్నారన్నారు. రాష్ట్ర నడిబొడ్డున ఉన్న రాజధానిని మార్చడం ఎందుకని కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. మరింత దూరభార మవుతుందని రాయలసీమ, నెల్లూరు ప్రజలు వాపోతున్నారన్నారు. సెల్ఫ్ గోల్ చెప్పుకోవడం..సెల్ఫ్ గోల్ స్పెషలిస్టుగా జగన్ నిలిచిపోతారన్నారు. 5 ఏళ్లలో రాజధాని నిర్మించలేని అసమర్థ సిఎం, మూడు రాజధానులు నిర్మిస్తామనడం హాస్యాస్పదమన్నారు. ఒకే రాష్ట్రం..ఒకే రాజధాని..అది అమరావతి..ఇదే కాంగ్రెస్ విధానం, నినాదమని తులసిరెడ్డి పునరుద్ఘాటించారు.

# విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ పరికరాలు పంపిణీ



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం నందు బాలికోన్నత పాఠశాలలో గతంలో అలింకో వారు నిర్వహించిన క్యాంప్ నందు పాల్గొన్న విభిన్న ప్రతిభావంతులకు గురువారం హెచ్ ఎం ఎం హైస్కూల్ రైల్వేకోడూరు నందు నాయకులు, అధికారులు చేతులమీదుగా పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుంది. కావున లబ్ధిదారులు ఉదయం ఏడు గంటలకు కోడూరు లోని హెచ్ ఎం ఎం స్కూల్ నందు హాజరు కావలెను. ఈ కార్యక్రమానికి నియోజకవర్గస్థాయిలోని విభిన్న ప్రతిభావంతులుహాజరు కావాలని, వచ్చేటప్పుడు మీకు గతంలో ఇచ్చిన స్లిప్పు,ఆధార్ కార్డు వెంటతీసుకు రావలెనని విభిన్న ప్రతిభావంతులు సమైక్య సేవా సంఘ అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి తెలిపారు.

## మర్తల ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు అర్బన్, మేజర్ న్యూస్: స్థానిక రూరల్ పరిధిలో చౌటపల్లి గ్రామం దగ్గర వై ఎస్ ఆర్ విగ్రహం, జమ్మలమడుగు బైపాస్ రోడ్డు నందు బుధవారం శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డిచే మర్తల ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించారు. రెస్టారెంట్ యజమానులు మర్తల చిన్నఓబుల్ రెడ్డి, చౌటపల్లి సర్పంచ్ మర్తల చంద్ర ఓబుల్ రెడ్డి మీడియా మాట్లాడుతూ ఈ రెస్టారెంట్ రుచి,శుచి, శుభ్రత, నాణ్యమైన ఆహారం, ప్రజలకు అందుబాటు ధరలో అధిస్తామని తెలిపారు, ఇక్కడ స్పెషల్ మటన్ బిరియాని, నాటు కోడి బిరియాని, రొయ్యలు రోస్ట్, ఫిష్ ఫ్రై తదితర,ఆహారం ప్రతి రోజు ప్రజలకు అందిస్థామన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ ఆర్ సి పి ప్రజా ప్రతినిధులు, నాయకులు, చౌటపల్లి గ్రామ ప్రజలు, దొరసానిపల్లి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో చరిత్ర సృష్టించిన సీఎం జగన్

**- వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి నిస్సార్ అహమ్మద్ కితాబు**

మదనపల్లె,మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాల అమలులో చరిత్ర సృష్టించిన సీఎం జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని నవరత్నాల ద్వారా ప్రతి ఇల్లు లబ్ధి పొందిందని వైకాపా మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి నిస్సార్ అహమ్మద్ అన్నారు.బుధవారం స్థానిక బర్మా వీధి సాయిబాబా ఆలయం వద్ద సచివాలయం నందు ఆరోగ్య శ్రీ కార్డులు,ఇంటి పట్టాలు పంపిణితోపాటు వార్డు వాలంటీర్లుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.9వ వార్డు కౌన్సిలర్ పాల్ చంద్ర శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జి నిస్సార్ అహమ్మద్,మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్,పసువు రవి,ఆంజనేయులు, రఫీ, రాజేష్, సుధాకర్,ప్రసాద్ బాబు,శివారెడ్డి,భాను,శ్రీనివాసులు,కొ ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డి,వినూతా భాయి,మరాఠీ సంఘం నాయకులు శ్రీనివాస రావులు హాజరయ్యారు. ఈ సందర్బంగా నియోజకవర్గ ఇన్చార్జి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు,నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చిన ఘనత జగనన్న ప్రభుత్వానిదేనన్నారు.దేశానికే దిక్సూచిగా సచివాలయ వ్యవస్థను ప్రజలకు అందు బాటులోకి తీసుకువచ్చారన్నారు.త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.అనంతరం మనుజా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఇంటికి వాలంటరీ వ్యవస్థ ద్వారా చిన్న పిల్లల నుంచి అవ్వతాతల వరకు నవరత్నాల అందించిన ఘనత జగనన్నదే నన్నారు.త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను



దీవించండని కోరారు.చివరగా కౌన్సిలర్ పాల్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ 9వ వార్డులో అర్హులైన లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ కార్డులు,ఇంటి పట్టాలు,టిడ్కో ఇండ్లు అందించడం జరుగుతుందన్నారు.రానున్న ఎన్నికల్లో మహిళలు జగనన్నకు అండగా నిలచి ప్రతి కుటుంబం ఓటు వేసి రుణం తీర్చుకోవాలన్నారు.అనంతరం లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు,ఇంటి పట్టాలు పంపిణితోపాటు వార్డులో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను ప్రశంసా పత్రాలు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతి కోసమే బీసీ డిక్లరేషన్

**టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య**



మదనపల్లె,మేజర్ న్యూస్ : మంగళగిరి వేదికగా టిడిపి – జనసేన అధినేతలైన చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ బీసీ డిక్లరేషన్ ప్రకటించడం చారిత్రాత్మకమని నియోజకవర్గం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య పేర్కొన్నారు.బుధవారం ఆయన బీసీ సెల్ జిల్లా మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుబ్బిగాళ్ల భాస్కర్,రజక సంఘం నాయకులు ముద్దిమడుగు రామ్మూర్తిలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ ద్వారా బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు, పెన్షన్ నెలకు రూ.4 వేలకు పెంపు, ప్రత్యేక రక్షణ చట్టం, బీసీలపై దాడులు,దౌర్జన్యాల నుండి రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం,కూటమి అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు,కూటమి అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్దరణ,అన్ని సంస్థలు,నామినేటెడ్ పదవుల్లో 34 శాతం రిజర్వేషన్ అమలు,ఆర్థికాభివృద్ధి,ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్దరణ, కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం, దామాషా ప్రకారం నిధులు కేటాయింపు, స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేసయడం,చట్టబద్దంగా కుల గణన నిర్వహణకు చర్యలు,చంద్రన్న బీమా రూ.10 లక్షలతో పునరుద్దరణ, పెళ్లి కానుకలు రూ.లక్షకు పెంపు,శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయడం,విద్యా పథకాలు అన్నీ పునరుద్దరణలో భాగంగా నియోజకవర్గాల్లోని రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్,షరతులు లేకుండా విదేశీ విద్య అమలు,పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్ మెంట్ పునరుద్దరణ,స్టడీ సర్కిల్,విద్యోన్నతి పథకాలు పునఃప్రారంబిస్తాం,బీసీ భవనాలు,కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేయడం తదితర కార్యక్రమాలతో బీసీలకు మేలు జరుగుతుందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా బీసీలంతా ఏకతాటిపై నడిచి త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికలో టిడిపి–జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి : సీఐటీయు

**జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్ డిమాండ్**



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారనీ ఆ హామీ అమలు చేయాలనీ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి %దీ%. మనోహర్ డిమాండ్ చేశారు బుధవారం ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో కాంట్రాక్ట్, కార్మికులు అన్ని ప్రభుత్వ శాఖలో దాదాపు 25 వేల మంది దాకా రాష్ట్రం లో 3.50 లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉనారన్నరు.అయితే కేవలం దాదాపు 10,500 మాత్రమే పర్మినెట్ చేస్తాం అని ప్రకటించారు. సీఎం రాష్ట్రంలో ఉన్న అందరినీ పర్మనెట్ చేస్తాం అని చెప్పి కొందరి నీ చేయడం కొందరిని చేయకపోవడం సరియైనది కాదు. కనుక అందరినీ పర్మెనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 4 సం"11నెలలు అయినప్పటికీ కాంట్రాట్ వారిని పర్మినెంట్ చేయకపోవడం చాల బాధ కరం అని తెలిపారు. కనుక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు దాసరి.విజయ్, ఏసుదాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నాగన్న, శేఖర్, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి 14వ వార్షికోత్సవ మహోత్సవం

**న్యూ కేటగిరి వృషభరాజ్యముల బండలాగు పోటీలు – భక్తులకు అన్నదాన కార్యక్రమాలు – కోలాటం చెక్కభజన కార్యక్రమాలు**



మైదుకూరు మేజర్ న్యూస్ : శ్రీ పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ తిరునాళ్ళ శుభ సందర్భంగా ధరణి తిమ్మాయపల్లె గ్రామంలో శ్రీశ్రీ అవధూత కొండయ్య స్వామి గారి ఆధ్వర్యంలోశ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి 14వ వార్షికోత్సవ మహోత్సవం మైదుకూరులోని ధరణి తిమ్మాయిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. యజ్ఞ చండీ హెూమాలతో పూజలతో భక్తాదులు కాయ కర్పూరాలతో పెద్దమ్మతల్లి సేవించడం జరిగింది. వచ్చిన బత్తాదులకు అన్నదాన కార్యక్రమాలు కోలాటం చెక్కభజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.కొండయ్య స్వామి ప్రాంగణము నందు న్యూకేటగిరీ వృషభరాజములచే బండలాగు పోటీలు విభాగం విజేతల కొండయ్య స్వామి బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా బీరం బుల్స్ సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, ఎస్.కొత్తూరు, నంద్యాల జిల్లా (విరాట్ & ధర్మ) ఎద్దులు 4043.2. అడుగుల దూరాన్ని లాగి మొదటి స్థానం లో 50వేల రూపాయలు మొదటి బహుమతి, బీరం బుల్స్ సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, ఎస్.కొత్తూరు(రామన్ & సాంబ).4040.10. అడుగుల దూరం లాగి 40 వేల రూపాయలు రెండో బహుమతి రెండవ స్థానం, ఎం వి ఎస్ ఆర్ బుల్స్ మార్తల వెంకటసుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు (ధర్మ & దక్ష ).3852.7 అడవుల దూరాన్ని లాగి రూ.30 వేలు మూడో బహుమతి, ఎం.అనన్య రెడ్డి,రాయవరం, తెలంగాణ.3688.2 దూరాన్ని లాగి 20000 రూపాయలు నాలుగో బహుమతి, గాండ్లపెంట జతిన్ వీహాన్, బెస్తవారిపల్లే, వైఎస్సార్ జిల్లా 3549, అడుగుల దూరాన్ని లాగి 10,000 ఐదో బహుమతిగా, 6.చిన్న నాగయ్య గారి శేఖర్, పెద్దశెట్టిపల్లే కంబైన్డ్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి,బాలయ్యగారిపల్లే.3538.5.5 అడుగుల దూరాన్ని లాగి ఆరో బహుమతి, బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవధూత కొండయ్య స్వామి వారి ముఖ్య శిష్యులు బొమ్మన ఫౌండేషన్ చైర్మన్ బిజెపి భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు,కమలాపురం మాజీ మార్కెట్ చైర్మన్ ఉత్తమరెడ్డి, నీలకంఠారెడ్డి, సారధి,యాపరాల వెంకటసుబ్బయ్య, తదితర స్వామి వారి శిష్యులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్దే ధ్యేయంగా బీసీ డిక్లరేషన్

**టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్**



చెన్నూరు మేజర్న్యూస్: బీసీలను రాజకియంగా, ఆర్థికంగా, విద్యా,ఉద్యోగపరంగా అన్ని రంగాలలో రానిచ్చే విధంగా జయహో బీసీ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు.బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ బీసీల్లో 154 కులాలు ఉన్నాయని వీరిని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యేలుగా చేసి మిగిలిన కులాలను ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా చట్ట సభలకు వెళ్లే విదంగా తెలుగుదేశం దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేస్తామన్నారు.టీడీపీ అధికారంలోకి వస్తే బీసీలకు అంత్యంత ప్రాధాన్యత ఇస్తూ 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేస్తూ 3 వేల నుంచి 4 వేల రూలకు పెంచుతామన్నారు. రాష్ట్రములోని వైసీపీ ప్రభుత్వంలో బీసీల మీద దాడులు చేయడమే కాకుండా 26 వేల మంది పైన అక్రమ కేసులు బనాయించారని వారికి సమాజం లో గౌరవము,రక్షణ కల్పించేవిదంగా ప్రత్యేక పదునైన రక్షణ చట్టం తెచ్చి సామాజిక న్యాయ పరిశీలన కమిటీ వేసి బీసీల హక్కులను కాపాడుతామన్నారు.ఈ ప్రభుత్వంలో 24 % రిజర్వేషన్ను తగ్గించి 16800 మందిని బీసీలకు అన్యాయం చేశారని తిరిగి టీడీపీ ద్వారా 34% స్థానిక సంస్థల్లో నాయకత్వం పెంచేవిదంగా పునరుద్దరణ చేస్తామన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఏడాదికి 30 వేల కోట్లు చొప్పున అయిదు సంవత్సరాలకు 1.5 లక్షల కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చట్ట పరమైన నిధులు తీసుకుంటామన్నారు.జనాభా దమాషా ప్రకారం బీసీల ఆర్థికాభివృద్ధి స్వయం ఉపాధి కోసం బీసీ కులాల కార్పొరేషన్ల ద్వారా 10 వేలకోట్లు ఖర్చు చేస్తారన్నారు. చట్టబద్దంగా కులగణన,చంద్రన్న భీమా 10లక్షలు, పెళ్లి కానుకలు లక్ష పెంచుతారన్నారు.శాశ్వత కులధ్రువీకరుణ పత్రం అందచేస్తారన్నారు. విద్యపథకాలు,రెసిడెన్సీయల్ స్కూల్స్ విద్యార్థులలు ఫీజు రియంబర్స్ మెంట్ తిరిగి విద్యా పథకాలు పునరుద్దరణ చేస్తామన్నారు.సంవత్సరములో బీసీలకు ప్రత్యేక భవనాలు, కమ్యూనిటీ హాళ్ళు టీడీపీ ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు.ఈ సమావేశంలో టీడీపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి గగ్గుటూర్ నజీర్,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెండ్ల దస్తగిరి, నాయకులు బంద్రేవ్ గురు షరీఫ్ పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి

**యువనేత నరేన్ రామాంజుల రెడ్డి**



కమలాపురం, మేజర్న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా సామాజికంగా లబ్ధి పొందిందని ఎమ్మెల్యే తనయుడు,సికే దీన్నే జడ్పిటిసి యువనాయకులు పి.నరేన్ రామాం జుల రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని ఓబులంపల్లి గ్రామంలో కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి,ఎంపీ అవినాష్ రెడ్డి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓబులంపల్లికి విచ్చేసిన నరేన్ రెడ్డికి రాష్ట్ర చిన్నపరిశ్రమల శాఖ డైరెక్టర్ వెంకట సుబ్బారెడ్డి, యువనాయకుడు చల్లా అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి పూలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చేంతవరకు పేద ప్రజలకు న్యాయం జరగలేదన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలనలోనే కుల మతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు.మళ్లీ మనకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని ఎమ్మెల్యేగా రవీంద్రనాథ్ రెడ్డికి గెలిపించాలన్నారు.రాష్ట్రానికి రెండోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు.అనంతరం స్థానిక నాయకులు నరేన్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి,చిన్న పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుబ్బారెడ్డి,యువ నాయకుడు చల్లా అన్వేష్ రెడ్డి,మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్ మూర్తి,వైసిపి నాయకులు పేడబల్లి గణేష్ రెడ్డి,అన్వర్,అబ్దుల్ రబ్,ప్రదీప్ రెడ్డి,నిత్య పూజయ్య,టి.ఎన్ చంద్ర రెడ్డి,జుమ్మన్,హస్రత్,స్థానిక వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాచమల్లు విస్తృత ప్రచారం

ప్రొద్దుటూరుఅర్బన్, మేజర్‌న్యూస్ స్థానిక మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులోని నడింపల్లెలో కౌన్సిలర్ చింత ‍కుంట చరిత వార్డు ఇన్‌చార్జ్ చింతకుంట జయలింగా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే రాచమల్లు తో పాటు ఆయన సతీమణి రాచమల్లు రమాదేవిలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు వార్డు లోని ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్ధించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లా డుతూ తమ వైకాపా ప్రభుత్వంలో మీ కుటుంబానికి మేలు జరిగిఉంటినే తనను ఆశీర్వదించి ఓటు వేయాలన్నారు. ఈ వార్డులో ఎక్కువ శాతం ముస్లింలు, దూదేకుల కుల స్తులు ఉన్నారు.ఏ ప్రభుత్వం మంచిదైతే, ఆ ప్రభుత్వం వలన మీకు మేలు జరిగిఉంటే ఆశీర్వదించాలని కోరారు. తమ వైకాపా ప్రభుత్వం వల్ల పేద, మధ్య తరగతి కుటుం బాలకు మేలు జరిగిందని, అన్ని వర్గాల వారికి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా అందాయని తెలిపారు. ఈ వార్డులో జగనన్నా సంక్షేము పథకాల ద్వా రా రూ.27కోట్ల 73 లక్షల 25వేల 865 రూపాయలు, అర్హులైన ప్రజలకు నేరుగా అకౌంట్లో జమచేయడం జరి గందన్నారు. మున్సిపల్ నిధుల ద్వారా స్థానిక కౌన్సిలర్ రూ.2కోట్ల అభిబృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మి దేవి నాగరాజు, గరిశపాటి లక్ష్మీదేవి, పోరెడ్డి నరసింహ రెడ్డి,వరికూటి ఓటుటిరెడ్డి, కాకర్ల నాగశేషా రెడ్డి, నీరజా రెడ్డి వైకాపా రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర ము రళి, మాజీ కౌన్సిలర్ రాజేష్, శశిధర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, యువ నాయకులు చల్లా పల్లి రఘువ రెడ్డి, కింగ్ బాషా,మున్సిపల్ కౌన్సిలర్స్,కోఆపషన్ మెంబె ర్స్, డైరెక్టర్స్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల అభివృద్ధికి ముఖ్యమంత్రి - ఎంపీ కృషి అభినందనీయం

## మసీదుల కోసం 5 కోట్ల 56 లక్షల రూపాయలు పాడా నిధులు
## మసీదుల పర్యవేక్షించిన మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి





పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని పలు మసీదుల అభివృద్ధి పనుల కోసం పాడ నిధులనుండి ఐదు కోట్ల 56 లక్షల రూపాయలను నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మరియు ఎంపీ అవినాష్ రెడ్డి కృషి అభినందనీయమని వైసిపి ముస్లిం నాయకుడు నూరుల్లాహ్ పేర్కొన్నారు. వాటిలో భాగంగా బుధవారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు సివిల్ డైరెక్టర్ హాల్ గంగాధర మసీదులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ వైసిపి ముస్లిం నాయకులు నూరుల్లాహ్ మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో 18 మసీదులు గలవని అందులో పలు మసీదుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారంతో మరియు పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆశీస్సులతో మసీదుల అభివృద్ధి కోసం 5 కోట్ల 56 లక్షల రూపాయలు పాడా నిధులు మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా మహమ్మదీయా మసీదుకు 27 లక్షల రూపాయలు కూబా మసీదుకు 40 లక్షల రూపాయలు ఈసూబ్ మసీదుకు 9 లక్షల రూపాయలు ఉస్మాన్ మసీదుకు 14 లక్షల రూపాయలతో డెవలప్మెంట్ చేసిన మసీదులను మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించడం జరిగిందన్నారు. అనంతరం వైకాపా ముస్లిం నాయకుడు నూరుల్లా సంతోషం వ్యక్తం చేస్తూ పులివెందుల పట్టణంలో ఎంతో సుందరీకారంగా ముస్లిం సోదరులకు మసీదులు అభివృద్ధి చేయడం జరిగిందని, అలాగే ప్రతి ముస్లిం సోదరుల సమస్యలకు కష్టాలకు పరిష్కారం చూపిస్తూనే ముందుకు సాగుతున్నామని రానున్న కాలంలో ముస్లిం సోదరుల పై ప్రత్యేక అభిమానంతో అభివృద్ధే ధ్యేయంగా మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలియజేశారు..పలు ముస్లిం సోదరులు స్పందిస్తూ వైఎస్ కుటుంబీకుల ఆదరణ అభిమానం మరిచిపోమని రుణం తీర్చుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులు అందరూ వైకాపా ప్రభుత్వానికి అండగా నిలిచి మళ్లీ మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకొని రుణం తీర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ ఖాదర్ కౌన్సిలర్ రాజశేఖర్, వైసిపి నాయకులు కార్యకర్తలు మరియు ఇతర నాయకులు మసీదు ధర్మకర్తలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకలను జయప్రదం చేయండి

## శ్రీసంతాన నేలమల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ పిలుపు

మదనపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని సిటిఎం పంచాయతీ, చిన్నాయనచెరువుపల్లి, రేగడగొల్లపల్లిలో వెలసిన శ్రీసంతాన నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి వేడుకలకు ప్రజలు,భక్తాదులు తరలి రావాలని ఆలయ ధర్మకర్త బీదం మల్లయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మల్ రెడ్డి, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి), శివయ్య,రాజన్న (ముదివేడు), నంద కుమార్, భాస్కర్ (మండ్యంవారి పల్లి),భాస్కర్ రెడ్డి (సోమల),చంద్రశేఖర్ రెడ్డి,మల్లికార్జునలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే ఈ వేడుకలకు 7వ తేదీ అనగా గురువారం శ్రీకారం చుడుతామన్నారు.ప్రతి ఏడాది మహాశివరాత్రిని ఎంతో వేడుకగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.ఆ పరమశివుడి ఆశీస్సులతో ఈ ఏడాది మరింత ప్రతిష్టాత్మకంగా శివరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.శ్రీనేలమల్లేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు.అదేవిధంగా మండలంలోని



ప్రజలు ఈ శివరాత్రి వేడుకలకు పెద్ద ఎత్తున తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రేగడ గొల్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# జయహెూ బీసీ డిక్లరేషన్ ఒక బూటకం

## వైఎస్సార్సీపీ పార్టీ బిసి ల పార్టీ
## ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



వేముల మేజర్ న్యూస్: టిడిపి-జనసేన కూటమి ఆధ్వర్యంలో ప్రకటించిన జయహెూ బీసీ డిక్లరేషన్ ఒక బూటకమని, అధి అంత ఒక పెద్ద నాటకం అని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ విమర్శించారు. బుదవారం ఉదయం వే ముల మండలం లోని స్థానిక వేముల లో ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ ఈసారి ఎలాగైనా అధికారం జేజిక్కించుకోవాలన్న దురుద్దేశంతో చంద్రబా బు, పవన్ కళ్యాణ్ లు కుటిల ప్రయత్నాలు సాగిస్తున్నారన్నారు అని,వారి డిక్లరేషన్ బూటకమని,అధి అంత ఒక పెద్ద నాటకం అన్నారు.ఇందులో భాగమే మంగళవారం టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌లు జయహెూ బిసి డిక్లరేషన్ పేరిట కొత్త నాటకానికి తెర లేపా రన్నారు. అంకెలగారడి తప్ప బీసీలకు మేలు చేసే విధంగా డిక్లరేషన్ లేద న్నారు. బిసి డిక్లరేషన్ బీసీలపై కపట ప్రేమ తప్ప ఎలాంటి ప్రయోజనాలు కనిపించలేదన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా మా నాయకుడు వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకటించినప్పుడు చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ విమర్శించారు అన్నారు.కానీ జగన్ అన్న ప్రభుత్వం వచ్చాక బీసీ లకు ఎన్నడూ లేని విధంగా అటు స్థానిక సంస్థల ఎన్ని కల్లో, అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలో,రాజ్యసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎంపీ స్థానాల్లో దాదా పు 50% అవకాశం కల్పించి ఆయనకు బిసిలు అంటే ఎంత ఇష్టం గౌరవం అనేది అర్ధం అవుతుంది అని,బిసిలు అంటే బ్యాక్ బోన్ క్లాసెస్ అని సీఎం జగన్ మోహన్ రెడ్డి రుజువు చేశారు అన్నారు.చంద్రబాబు పవన్ కళ్యాణ్ ల డిక్లరేషన్ ఘోరంగా ఉందన్నారు. 2019 ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీని జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పూర్తిస్థాయిలో నెరవేర్చారన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో కులగణన పూర్తి చేశారన్నారు. 60 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, పార దర్శకంగా నామినేటెడ్ పదవులు నియమించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. జగన్ పాల నలోనే బీసీలు అభ్యున్నతి సాధించారన్నారు. బీసీల అభివృద్ధి జగన్ తోనే సాధ్యమని రాష్ట్ర ప్రజలకు స్పష్టమైనది అన్నారు. రాబోవు ఎన్నికలలో గెలువలేవనే భావన టిడిపి- జనసేన కూటమికి అర్థమైంది అన్నారు. ఈ పరిణామ క్రమంలో ఎలాగైనా గద్దనెక్కాలని చంద్రబాబు కుటిలయత్నంతో అబద్దాల డిక్లరేషన్ ప్రకటించారని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ వెల్లడించారు. ఎవరెన్ని డిక్లరేషన్లు ప్రకటించిన బీసీలు మాత్రం వైసిపి వైపే ఉన్నారన్నది నగ్న సత్యం అన్నారు. రాబోవు ఎన్నికలలో మరోసారి వైసీపీకే పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డీ ప్రతి మండలం లో ఎంపీపీ లేదా జెడ్పిటిసి లలో ఒక పదవి బిసి, ఎస్సీ, ఎస్టీలలో ఒకరు కచ్చితంగా ఉండాలని సంకల్పించడం తో ముఖ్యమంత్రి జగన్ అన్న, ఎంపీ అవినాష్ అన్న ,మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి ఆదేశాలతో ఒక బిసి పట్రా కులం కి చెందిన తనకి ఎంపీపీ గా అవకాశం కల్పించారు అని అన్నారు. ఈ విశయం ఒక్కటి చాలు బిసి లకి అండగా ఉండే పార్టీ దేశం లో ఏదైనా ఉంది అంటే అధి ఒక వైఎస్సార్సీపీ పార్టీ జగన్ మోహన్ రెడ్డి పార్టీ అని అన్నారు.ఎవరెన్ని డిక్లరేషన్లు ప్రకటించిన బీసీలు మాత్రం వైసిపి వైపే ఉన్నారన్నది నగ్న సత్యం అన్నారు.

# మొక్కలు - ఆరోగ్యాల సిరులు




పులివెందుల రురల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్ అహెూబిలాపురం లోని పోలీస్ స్టేషన్ పరిధి లోని పరిసరాల ప్రాంతాల్లో వాలంటీర్లు శుభ్రపరి చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్పి కె.యస్. వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రకృతిలో మొక్కలు వాతావరణ కాలుష్యా న్ని తగ్గిస్తాయని ,వర్షాలు కురవడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని వివరిం చారు. ప్రిన్సిపల్ .డాక్టర్. బి .శ్రీనివాసులు మొక్కలు ఎన్నో ఔషధ గుణాలు కలిగి ఉన్నాయని మొక్కలు ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా వ్యాధులకు చికిత్స చేయవచ్చు అని తెలిపారు. ఎన్ఎస్ఎస్.పి.ఓ డాక్టర్ .యు .శ్రీనిత మొక్కలు మానసిక ఆరోగ్యాన్ని, ఆంటీ ఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా అందిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ .ఎల్.సుధీర, డాక్టర్. సి .బాలనారాయణ ,ఆర్. రెడ్డమ్మ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటరును ప్రారంభించిన ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి ఎమ్మెల్యే డా॥ సుధా



బద్వేల్ మేజర్‌న్యూస్: కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కోసం డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే డా॥సుధా ఎమ్మెల్సీ, డి.సి గోవిందరెడ్డిలు పేర్కొన్నారు. ఈరోజు ఉదయం స్థానిక బద్వేలు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దివంగత ఎమ్మెల్యే డా॥ వెంకటసుబ్బయ్య మెమోరియల్ డయాలసిస్ యూనిట్‌ను ఎమ్మెల్యే డా॥ సుధా, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా దివంగత డా॥ జి.వెంకటసుబ్బయ్య గెలుపొందిన కాలంలోనే బద్వేలు ప్రజల మన్నలను పొందారని అన్నారు.పార్టీకి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.పార్టీ కోసం ఆయన తన వైద్య వృత్తిని వదిలి ప్రజాసేవలో తరించిన గొప్ప వ్యక్తి అని కీర్తించారు. అనతి కాలంలోనే ఆయన మరణించిన నేపథ్యంలో వారి సతీమణి డా॥సుధా బద్వేలు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలచి ప్రజలకు అటు పార్టీకి చేరువయ్యారని అన్నారు.దివంగత ఎమ్మెల్యే డా॥జి.వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థంగా అత్యధికమైనటువంటి వైద్యసేవలతో ఉచిత డయాలసిస్ సెంటర్‌ను ఆయన పేరుతో ఏర్పాటు చేసి కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలు అందిస్తూ చిరస్మరణీయుడుగా ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం,ఏర్పరచుకున్నారన్నారు. ఈ డయాలసిస్ కేంద్రం నుండి ఒకే సారి సుమారు 20మంది రోగులకు డయాలసిస్ చేసే సౌకర్యము ఉందని తెలిపారు.ఈకార్యక్రమంలో అడా చైర్మన్ సింగసాని గురుమోహన్ మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్లు రాచపూడి వెంకట సాయికృష్ణ ఎర్రగోళ్ల గోపాల స్వామి ఏపీ సగర కార్పొరేషన్ చైర్మన్ గానుగపెంట రమణమ్మ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారుడు పి.నాగార్జున రెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ వైసీపీ కన్వీనర్ ఈ.వై.యద్దారెడ్డి సివిల్ సప్లై డైరెక్టర్ గుర్రంపాటి సుందర్ రామిరెడ్డి టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ అల్లా బకాష్ 15వ వార్డు ఇంచార్జ సరిటాల మౌలాలి వైసీపీ నాయకుడు అనిల్ కుమార్ రాజు చింతలచెరువు నారాయణ ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్ డిసిహెచ్ఎస్ డాక్టర్ హిమాదేవి వైసిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ జయసుబ్బారెడ్డి డాక్టర్ మహేష్ డాక్టర్ రామలక్ష్మి డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ కలందర్ ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి రథయాత్రే రేపటి విజయ యాత్ర

## టిడిపి జనసేన ఉమ్మడి ప్రచారం - రథయాత్రతో వైసీపీ గుండెల్లో గుబులు



రాజంపేట మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా జనసేన ప్రారంభించిన రదయాత్రే విజయ యాత్రకు తొలిమెట్టు అని, రథయాత్రతో వైసీపీ గుండెల్లో గుబులు మొదలైందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం ఇంచార్జ బత్యాల చెంగల రాయుడు, జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ లు పేర్కొన్నారు. బుధవారం యల్లమ్మ ఆలయం వద్ద గల జనసేన పార్టీ కార్యాలయం నుంచి 25 వాహనాలు తో రథయాత్ర ను బత్యాల, దినేష్ లు జెండా ఊపి అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా జనసేన పార్టీ కార్యాలయంలో అతికారి దినేష్ బత్యాలను శాలువాతో ఘనంగా సన్మానించి శ్రీ వేంకటేశ్వరుడి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా బత్యాల, దినేష్ లు మాట్లాడుతూ మచిలీపట్నానికి చెందిన కొట్టే ఉదయ్ భాస్కర్ సోదరులు తమ సొంత నిధులతో భారీగా ప్రచార రథాలను ఏర్పాటు చేసి రాష్ట్రంలోని నియోజకవర్గాల్లోని నలుమూలలకు పంపి జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలుతో పాటు టీడీపీ, జనసేన ఉమ్మడి లక్ష్యం, కార్యాచరణను జనాలలోకి తీసుకువెళ్లేందుకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా కొట్టే సోదరులు చేస్తున్న కృషి అనందనీయమని అన్నారు. జగన్ను గద్దె దించడమే తమ లక్ష్యం అని, రాష్ట్ర అభివృద్ధిని కోరుకునేవారు రామరాజ్యం రావాలన్నా జగన్ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనను, దౌర్జన్య కాండను ఎండగట్టేందుకు ఈ రథయాత్ర దోహదపడుతుందని తెలిపారు. ఉమ్మడి పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడి రానున్న ఎన్నికలకు నేటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి అవినీతి పాలనను అంతమొందించి టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసి ప్రజలకు స్వర్ణమయమైన పాలనను అందించేందుకు ఇరు పార్టీలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 19 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు

## అధ్యక్షుడు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 19 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు చేయడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పి నపల్లి భాస్కరాచారి స్పష్టం చేశారు.బుధవారం స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందన్నారు. లయన్ డాక్టర్ నివేదిత కంటిలో శుక్లం వున్న వారికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేయడంతో పాటు సలహాలు, సూచనలు చెప్పి పంపారన్నారు.అలాగే వారికి అవసరమైన కంటి అద్దాలు,మందులు అందజేశామని చెప్పారు.అందత్వ నివారణ ప్రధాన ఉద్దేశంగా లయన్స్ క్లబ్ కార్యక్రమాలు భవిష్యత్తు లోను కొనసాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి,జీఎస్టీ సభ్యుడు లయన్ మహేష్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

## కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా



బద్వేలు మేజర్‌న్యూస్: బుధవారం మునిసిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పురపాలక సంఘం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కమిషనర్ కువినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ కోశాధికారి కాలువ శివ కుమార్ భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని సంయుక్తంగా మాట్లాడుతూ స్థానిక పురపాలక సంఘంలో బకాయి ఉన్న 2024వ సంవత్సరం ఫిబ్రవరి మాసపు వేతనం మంజూరు చేయాలని పారిశుద్ధ్య విభాగ కార్మికులకు బకాయి ఉన్న 2024వసంవత్సరం జనవరి,ఫిబ్రవరి మాసముల వృత్తి ఆరోగ్యపత్యం ఓహెచ్ ఏ మంజూరు చేయాలని అదనపు పారిశుద్ధ్య కార్మికులకు 2023 వ సంవత్సరం డిసెంబర్ 24వ తేదీ నుండి రావలసిన 2నెలల బకాయి వేతనాలను మంజురు చేయాలని పారిశుద్ధ్య విభాగంలో చెత్త తరలించు వాహనముల మరమ్మత్తులను పూర్తిస్థాయిలో చేయించాలని చెత్త తరలించు వాహనములకు మరమ్మత్తులను పూర్తిస్థాయిలో చేయించాలని,చెత్త తర లించు వాహనములకు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించాలని తదితర డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నాగార్జున, పట్టణ నాయకులు జి.వి.రమణారెడ్డి, ఆదిల్, బాలగురవయ్య ఐద్వా మహిళా సంఘం నాయకురాళ్లు పి.మోక్షమ్మ, బాలమ్మ, ఎస్.మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

# అపోలో ఫార్మసీలో ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక

## బీటీ కళాశాల ప్రిన్సిపాల్ జి.ఆనంద్ రెడ్డి వెల్లడి




మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని చరిత్రాత్మక బి.టి.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అపోలో ఫార్మసీ నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది.జాబ్ మేళాకు హాజరైన 50 మందికిపైగా అభ్యర్థుల్లో ఏడు మందిని కంపెనీ ప్రతినిధులు ఎంపిక చేసుకుని అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు అందజేశారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఆనంద్ రెడ్డి అభ్యర్థులకు తమ చేతుల మీదుగా ఆఫర్ లెటర్స్ అందజేస్తూ అభ్యర్థులందరూ తమ ఉద్యోగాన్ని కృతనిశ్చయంతో చేసి,పదోన్నతులు పొంది మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అపోలో హెచ్.ఆర్ వాసు,ప్రభుత్వ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,బీటీ కాలేజీ ప్లేస్మెంట్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసులు,కెమిస్ట్రీ అధ్యాపకుడు చిన్నారెడ్డి పాల్గొన్నారు.

# నేడు దివ్యాంగులకు పరికరాల పంపిణీ

రాజంపేట, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాజంపేటలోని మన్నూరు జడ్పీ హైస్కూల్ నందు గతంలో జరిగిన దివ్యాంగుల హెల్త్ క్యాంప్‌లో అర్హులైన వాళ్లకు పరికరాలు అందించడం జరుగుతుందని రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ఒక ప్రకటనలో తెలిపారు .కావున లబ్ధిదారులు గురువారం ఉదయం ఉదయం 7 గంటలకు మన్నూరు జడ్పీ హైస్కూల్ నందు హాజరు కావలసిందిగా ఆయన కోరారు. వచ్చేటప్పుడు మెడికల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, ఫోటోలు తీసుకుని రావలని తెలిపారు. వివరాలకు 82478 57277 ఈ నెంబర్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

# జనసేన ప్రచార రథాలను ప్రారంభించిన అతికారి దినేష్



సిద్ధవటం,మేజర్ న్యూస్‌బీ జనసేన పార్టీ నాయకులు కొట్టే ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాలను రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ సిద్ధవటం లో ఘనంగా ప్రారంభించారు ముందుగా బస్టాండ్ లో వెలసిన శ్రీ గంగమ్మ అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కొబ్బరి కాయలు కొట్టి ప్రచార రథాలను ప్రారంభించారు ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రచారం కోసం జనసేన పార్టీ నాయకులు కొట్టే ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో 25 ప్రచార రథాలను ఏర్పాటు చేశారని ఆ రథాలను మన నియోజకవర్గంలో కూడా ఉపయోగించేందుకు బుధవారం శ్రీకారం చుట్టారన్నారు రాష్ట్రంలో నవరత్నాల పేరు మీద అరాచక పాలన, కక్ష సాధింపు ధోరణిలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నియంత్రణ పాలన చేస్తున్నారని రాజంపేట నియోజకవర్గం లో ఉమ్మడి అభ్యర్థిగా తెలుగుదేశం జనసేన కూటమిలో అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత అతి కారి వెంకటయ్య, రాజంపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుగుల పెంచలయ్య, రాష్ట్ర కార్యదర్శి కొట్టేసాయి,, కార్పొరేటర్ కొట్టే వెంకట్రావు, సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి, ఓబులయ్య, ఉమ్మడి కడప జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య, వాణిజ్య రాష్ట్ర అధికార ప్రతినిధిగంజి సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నారై చంద్ర, ఉప సర్పంచ్, హిదాయత్, మండల అధ్యక్షులు రాజేష్ కళ్యాణ్, ముస్లిం మైనార్టీ నేత బాబి, పోలిశెట్టి శ్రీనివాసులు, ఎం నాగరాజు, ఆవుల రాజా, తదితర జనసేన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 7వ వార్డులో నేను సిద్ధం నా బూత్ సిద్ధం కార్యక్రమం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని 7వ వార్డు నందు నేను సిద్ధం – నాబూత్ సిద్ధం కార్యక్రమం కౌన్సిలర్ లత సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జేసీఎస్ కన్వీనర్ అనంత మునిశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరుగబోవు శాసనసభ సంగ్రామానికి పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేను సిద్ధం – నా బూత్ సిద్ధం కార్యక్రమానికి నాంది పలికారన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి అండగా నిలిచారని కొనియాడారు.అర్హులైన వారందరికీ నేరుగా సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తున్నారన్నారు.ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలన్నారు.ఎంపీగా మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మద్ ను గెలిపించుకునేందుకు బూత్ స్థాయిలో మేము సిద్ధంగా ఉన్నామని,మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,వాలంటీర్లు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు పట్టణ వాసులతో పాటు, జమ్మలమడుగు, రైల్వే స్టేషన్ కు తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రజల కోసం అనువైన స్థలంలో రెస్టారెంట్ ఏర్పాటు శుభ పరిణామమని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చౌటపల్లె గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు మార్తల చంద్రఓబుళ రెడ్డి ఏర్పాటు చేసిన మార్తల ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల వారికి అనువైన స్థలంలో ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేశారన్నారు. మార్తల వారి ఈ రెస్టారెంట్ అభివృద్ధి చెందాలని, వారికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు మోసం చేసింది జగనే

### తెలుగుదేశం పార్టీ శ్రేణులు

పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : గత ఎన్నికల్లో బీసీలకు మాయ మాటలు చెప్పి, దారుణంగా మోసం చేశాడు ఈ జగన్ రెడ్డి. చంద్రబాబు , పవన్ కళ్యాణ్ విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ తో బీసీల అభివృద్ధికి, ఆర్థికంగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపేలా కృషి చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ కడప జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గద్దం అమర్నాథ్ యాదవ్, కడప పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు లోమడ మురళి యాదవ్, టిఎన్టియూసి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాగిపేట అమీర్ భాష, పేర్కొన్నారు. బుధవారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు నరకం చూపించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగన్ ప్రభుత్వమే.. బీసీ ల అభ్యున్నతే లక్ష్యంగా తెచ్చిన ఈ డిక్లరేషన్‌లో పొందుపరిచిన విషయాలను అమలు చేయటానికి టీడీపీ, జనసేన పార్టీలు సిద్ధంగా ఉన్నాయి.

# జగన్ పాలనలోనే బీసీల అభివృద్ధి

## మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : చంద్రబాబు హయాంలో అన్ని వర్గాల అణచివేత జరిగిందని 600 హామీలలో ఒక్క హామీ కూడా 100% నెరవేర్చలేని ఘనత చంద్రబాబుదే అని బీసీలను అన్ని రకాలుగా అందలం ఎక్కించింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినే అని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బీసీ నాయకులతో కలిసి ఇటీవల తదేపా జనసేన పార్టీ ప్రకటించినటువంటి బీసీల డిక్లరేషన్ పై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ విమర్శలు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలు చంద్రబాబు పవన్ లకు బీసీ సభ నిర్వహించే అర్హత లేదు అని, 2014లో అధికారంలోకి రావడానికి చంద్రబాబు 600 పైగా హామీలు ఇచ్చి ఒక్క హామీలు కూడా 100% నెరవేర్చలేదని, బీసీలపై అపార ప్రేమ కురిపిస్తూ బూటకపు హామీలు ఇస్తున్నారని, చంద్రబాబు మాటలను బీసీలు నమ్మే పరిస్థితిలో లేరనే పవన్ కళ్యాణ్ నాది పూచి అంటూ హామీ ఇస్తున్నారని ,ఇది దేనికి సంకేతం అని, బీసీలు ఎస్సీలు ఎస్టీలు జడ్జీలుగా పనికిరారు అని, వారికి తెలివితేటలు ఉండవు అని, తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సచివాలయానికి వచ్చిన నాయి బ్రాహ్మణులపై మీ తోకలు కత్తిరిస్తానంటూ వేలు చూపించి ఎగతాళి చేసింది చంద్రబాబు నే అని ,బీసీల పిల్లలు పెద్ద చదువులు చదవడానికి అవకాశాలు కల్పించకుండా ఇస్త్రీ పెట్టెలు, మోపులు, కత్తెరలు ఇచ్చి తమ కులవృత్తుల కే పరిమితం చేసింది చంద్రబాబునే అని, ఇలాంటి బీసీల అణచివేత జరిగింది చంద్రబాబు హయాంలో నే అని, దివంగత నేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీల పిల్లలు ఉన్నత చదువులు చదివి విమానాలలో వెళ్లి ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని, వైయస్సార్ ఫీజు రీయింబర్స్మెంట్ బదుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపింది అన్న విషయం విద్యావేత్తల అభిప్రాయమని, 2014లో బీసీలకు 143 హామీలు ఇచ్చి చంద్రబాబు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు అని, కానీ వాటికీ భిన్నంగా నేడు బీసీలకు 50 ఏళ్లకు పెన్షన్ బీసీలకు కమ్యూనిటీ హాలు నిర్మిస్తామనడం చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెబుతున్నారని, 2014 –19 మధ్య ఒక బీసీ నైనా రాజ్యసభకు పంపకపోవడం పట్ల చంద్రబాబు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో నెరవేర్చని హామీలు ఇచ్చి నేడు బీసీలపై అపార ప్రేమ కురిపిస్తూ కొత్త పథకాలు రూపొందిస్తున్నారని, వీటి అన్నిటిని నమ్మేటువంటి పరిస్థితుల్లో ప్రజలు లేరు అని ,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాలకే ప్రాధాన్యత ఇస్తూ అనేకమైనటువంటి కార్పొరేషన్ పదవులు రాజకీయపరంగా అభివృద్ధి చెందిందుకు మరియు విద్యాపరంగా అభివృద్ధి చెందిందుకు అన్ని రకాల అవకాశాలు కల్పించింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే నని రానున్న కాలంలో బీసీలందరూ సంఘటితంగా వైయస్సార్సీపీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి, వైకాపా నాయకులు సంపత్, కనక, హేమలత ,ఓబులేసు, ఆదినారాయణచారి ,కొండయ్య, తదితర బీసీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సీతారామ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

## మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ : సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆలయ నిర్మాణాలకు సహకరిస్తామని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ ఆలయ నిర్మాణ భూమి పూజకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లయర్స్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప తదితరులు హాజరై కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయాలకు చిహ్నంగా నిలిచే ఆలయాల నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రాధాన్యతనిస్తూ అనేక మొత్తంలో నిధులు వెచ్చించి నూతన ఆలయాలు మరియు పురాతన ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమాలను విరివిగా చేపట్టడం జరుగుతుందని వాటిలో భాగంగా చిన్న రంగాపురం గ్రామంలో ప్రజల ఆకాంక్షల మేరకు కౌన్సిలర్ బండి శివలక్ష్మి అభ్యర్థన మేరకు నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ జె సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ వైకాపా నాయకులు చెన్నారెడ్డి కొండయ్య పద్మనాభ రెడ్డి వెంకట్రామిరెడ్డి తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వైసీపీ ప్రభుత్వంలోనే విద్యా విధానంలో మార్పులు : ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యా విధానంలో సమూల మార్పులు చోటుచేసుకున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డులో ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నిర్వహించారు. ఉదయం 7:15 నిమిషాలకే ప్రచారం ప్రారంభమైంది. 17వ వార్డ్ కౌన్సిలర్ చింతకుంట సరిత, ఇంచార్జ్ జయలింగారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. 17వ వార్డు ప్రజలు కార్యకర్తలు నాయకులు భారీగా తరలివచ్చారు. ఏ గడప తొక్కిన జగనన్న సంక్షేమ పథకాల లబ్ధితో చిరునవ్వుతో స్వాగతం పలికిన 17 వ వార్డు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికలలో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 17 వార్డు నడింపల్లె లో వార్డు కౌన్సిలర్ సరిత, ఇంచార్జ్ జయ లింగారెడ్డి ఆధ్వర్యంలో తాము వార్డులో పర్యటించగా అధిక శాతం పేద, మధ్య తరగతి ప్రజలు నివసించే ఈ వార్డులో జగన్ పాలనలో జరిగిన సంక్షేమం, పేదరిక నిర్మూలనకు చేసిన కృషి, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి, తమ స్థానిక నాయకత్వ పటిమ చూసి తిరిగి తమనే గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారని వివరించారు. నాదు ం నేడు, జగనన్న గోరు ముద్ద, జగనన్న విద్యా కానుక, కంటి వెలుగు, అమ్మబడి పథకాల వలన విశేష ఆదరణ ప్రజల నుండి లభించిందన్నారు. 17వ వార్డులో దాదాపు 28 కోట్ల రూపాయల సంక్షేమం, 2 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిపి మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ రాజేష్, శశిధర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అశోక్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# పీలేరు, కె.వి పల్లి మండలాల్లో టీడీపీలోకి భారీగా చేరికలు



కె.వి పల్లి మేజర్ న్యూస్ : పీలేరు నియోజకవర్గంలో పలు మండలాల నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు కొనగతున్నాయి. బుధవారం కె.వి.పల్లి మండలం మాజీ సర్పంచ్,ఎంపిపి, మొట్టమొదటి ఆయిల్ సీడ్స్ చైర్మన్ సీనియర్ నాయకులు పాపిరెడ్డి రఘునాదరెడ్డి,అలియాస్ తిమ్మాపురం రగన్న తిమ్మాపురంలోని తమ నివాసంలో పెద్దఎత్తున సమావేశం ఏర్పాటుచేసితెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో తమ అనుచరులతో తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అక్రమంలోనే పీలేరు మండలం కావలిపల్లి పంచాయతీ మద్దిపట్ల వారిపల్లిలో ప్రభాకర నాయుడు తమ అనుచరులు,గ్రామస్తులతో టీడీపీలోకి చేరారు కిషోర్ కుమార్ రెడ్డి అందరిని సాదరంగా ఆహ్వానించారు.కావలి పల్లి పంచాయతీ, పొంతల చెరువు క్రాస్ లో తెలుగుదేశం పార్టీ,జనసేననాయకులు,కార్యకర్తలతో కలిసి టీడీపీజండా ఆవిష్కరించారు. అనంతరంమద్దిపట్లవారిపల్లి,ఆవుల వారిపల్లి, వడ్డిపల్లి, కురవపల్లి,ఒంటిల్లు,బోడినాయునిదొడ్డి,మద్దెల చెరువు పాలెం పల్లెల్లో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంచి టీడీపీ అమలు పరిచే ఆరు సూత్రాలను వివరించారు.కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి వనరులుసృష్టించడంచేతకాక,యువత భావితరాల భవిషత్తుకు భరోసాఇవ్వలేక,పనికిమాలినపరిపాలనతో రాష్ట్ర భవిషత్తు ను అంధకారం చేస్తున్న జగన్ రెడ్డి కు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. కార్మిక రంగం అంటే తెలియదు,కాంట్రాక్ట్ ఉద్యోగుల అవసరాలు తెలీదు,రైతు కష్టం విలువ తెలీదు, ఒకప్పుడు ప్రజల హక్కులకోసం చట్టాలు చేసిన చరిత్ర ఉండేది,ఇప్పుడు ప్రజల హక్కుల్ని హరించే చట్టాలు చేస్తుంటే ప్రశ్నించినా ఫలితం లేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కులమతాలమధ్య చిచ్చుపెడుతూ ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించి అణగతొక్కుతూ కనీసంరోడ్లపై గుంతలు పూడ్చలేని ప్రభుత్వాన్ని నడుపుతున్న జగన్ రెడ్డి పాలన చివరి దశకు చేరిందని ఉద్ఘరించేది ఏమి లేదని అన్నారు.

## తాను అల్లాహ్ దయకు పాత్రుని కావాలన్నదే ధ్యేయం - ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: తాను అల్లాహ్ దయకు పాత్రుని కావాలన్నదే ధ్యేయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పాత అమృత నగర్ లో గతంలో 17 సంవత్సరాల క్రితం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అల్లాహ్ సేవలో నిత్యం వుండే ఇమామ్, మౌజమ్ ల కోసం ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తే అప్పటి నుండి ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకునిగా వున్న వరదరాజులరెడ్డి వారికి స్థలాలను గుర్తించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రస్తుతం తాము ఆ స్థలాన్ని గుర్తించి వారికి అందజేయడంతో పాటు, వారి ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం ద్వారా త్వరగా ?1,80,000 రుణాన్ని ఇప్పిస్తూ ఆ ఇంటి నిర్మాణం కొరకు తనవంతుగా దాదాపు 100 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున కోటి రూపాయలు ఇచ్చి దగ్గర ఉండి ఇండ్ల నిర్మాణం పూర్తి చేయిస్తానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి శ్రీ పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఎ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, ఆటోనగర్ ప్రసిడెంట్ నన్నేసాహెబ్, తహసీల్దార్ విద్యా సాగర్, అంజుమన్ కమిటీ వారు పాల్గొన్నారు.

# నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



మైదుకూరు, మేజర్‌న్యూస్: వేసవి కాలం ప్రారంభై ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదచారులు, పట్టణ ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరువ్యాపారుల దాహం తీర్చేందుకు మైదుకూరు పట్టణం లోని స్టేట్ బ్యాంకు సమీపంలో( శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సప్లయర్స్) కీర్తిశేషులు వన్నెం పల్లె మునిరత్నం గారి జ్ఞాపకార్థంతో నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 1వ చలివేంద్రానికి వారి కుమారుడు వన్నెం పల్లె ఉపేంద్ర కుమార్ గత 3 సంవత్సరాల నుంచి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా నేస్తం సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సామాన్య ప్రజలకు, పాదచారులకు, దూరప్రాంతం నుంచి వచ్చే ప్రయాణికులకు స్కూల్ పిల్లలకు రోజువారీ పని చేసుకునే కూలి వాళ్ళకు ఈ మండు వేసవిలో ఇబ్బందులు లేకుండా అందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించి అనంతరం 100 మందికి మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేస్తం సేవా సంస్థ సభ్యులు కోగటం కొండారెడ్డి, వన్నెంపల్లె ఉపేంద్ర కుమార్,ముడామాల చెన్నకేశవరెడ్డి, ముత్తుకూరు సురేంద్ర కుమార్, అరిగెల వెంకటేష్, సురేష్, శివమణి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు సిద్దయ్య మృతి బాధాకరం

### ప్రజా సంఘాల నాయకులు నివాళి



కలసపాడు మేజర్ న్యూస్: కాశి నాయన మండలంలోని ఇటుకుల పాడు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు తంగేళ్ల సిద్దయ్య ఆకస్మిక మృతి బాధాకరమని ప్రజా సంఘాల నాయకులు ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్న ఓబిగా%శీ%ద్ల ఓబయ్య ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ, ఓ యోహాను నియోజకవర్గ సలహాదారులు మద్దూర్ యేసయ్య, సగిలి పెద్ద గురయ్యా లక్కినేని ఆనంద్ సిపిఐ బి కోదూరు మండల కార్యదర్శి ఎర్రబల్లి ప్రసాదరావు ఎమ్మార్పీఎస్ నాయకులు మున్నెల్లి గురయ్యా, నరసింహులు ఆయన మృతికి సంతాపము వ్యక్తం చేశారు.

## ఐటిడిపి నరసింహ కుటుంబానికి ఆర్థిక సహాయం

కమలాపురం మేజర్ న్యూస్ : ముస్లిం మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు చేసిందేనని ప్రతి కార్య కర్తకు అండగా ఉంటామని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజ కవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు, కమలాపురం నగర పంచాయతీ రెండో వార్డులోని మోహన్ బీడీ కంపెనీ యజమానులు తాజుద్దీన్, జియా వుద్దీన్ లు వైసిపి నుంచి టిడిపిలో చేరారు, వారితోపాటు 20 కుటుంబాలకు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన పుత్తా, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో కమలాపురంలో అభివృద్ధి ఎక్కడైనా జరి గిందా అని ప్రశ్నించారు, నియోజకవర్గ పరిధిలోని చెన్నూరు దగ్గర హజ్ హౌస్ నిర్మించి 80 శాతం పనులు పూర్తిచేసింది టీడీపీ హయంలో, కానీ 20 శాతం పనులు కూడా ప్రస్తుత పాలకులు చేయకపోగా నిరుపయోగంగా వదిలేశారన్నారు, పెద్దచెప్పలి గ్రామానికి చెందిన ఐటిడిపి నర్సింహులు గత సంవత్సరం ప్రమాదవశాత్తు మృతి చెందాడు అయితే గతంలో కొంత ఆర్థిక సహాయం చేశాము, ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నరసింహ కుటుంబాన్ని ఆదుకునేందుకు నరసింహ సతీమణి రాజేశ్వరికి 5 లక్షల రూపాయలు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ ముస్లిం మైనార్టీ టిడిపి అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, దివాకర్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు రాఘవరెడ్డి, బాబుల్, కడప జిల్లా మైనార్టీ టిడిపి నాయకులు రెడ్డి కరీం, ఐటిడిపి నబి రసూల్, దాది రామయ్య, కంకర సుబ్బారెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఎల్లారెడ్డి, మహేష్ యాదవ్, నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మెరిన్ ప్రసాద్, ఎన్టీఆర్ రమణ సుబ్బరాయుడు, నరసింహులు, సీమోన్ తదితరులు పాల్గొన్నారు,,

# బద్వేలులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తాం యువ నాయకుడు రితీష్ రెడ్డి

బద్వేలు మేజర్‌న్యూస్: బుధవారం ఉదయం బద్వేలు పట్టణంలోని ఎగువ బ్రాహ్మణ వీధి,దిగువ బ్రాహ్మణ వీధి నందు యువ నాయకులు రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సింగరయ్య కొంకుల వెంకట రమణ ప్రముఖ న్యాయవాది పివిఎన్ ప్రసాద్ పారిశ్రామికవేత రామచంద్ర వరప్రసాద్ సింగసాని విజయకుమార్ (బుజ్జి) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహి ళా ఉపాధ్యక్షులు ఝాన్సీ యాదవ్ అలంగిర్ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతిభావంతుకు పరికరాల పంపిణీ

### - హాజరైన వెలుగు సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి




మదనపల్లె,మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో బుధవారం ప్రత్యేక ప్రతిభావంతులకు పరికరాలను అందజేశారు.మొత్తం 1227 మంది విభిన్న ప్రతిభావంతులైన వారికి త్రీ సైకిల్స్,వెల్ చిప్స్,బ్యాటరీ సైకిల్స్,హియరింగ్ ఎయిడ్స్,బ్లైండ్ స్టిక్స్,సంక కర్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి,అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిశోర్,జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మరియు మదనపల్లి పట్టణంలోని వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ప్రతిభావంతుల శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యతమిస్తున్నారన్నారు. వారికి కావాల్సిన పరికరాలను ఉచితంగా అందజేస్తూ,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ప్రత్యేక ప్రతిభావంతులకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసెబుల్ వేల్ఫర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపన్యాసం పోటీలకు విశేష స్పందన




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో నెహ్రూ యువ కేంద్రం మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో "ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు" అనే అంశం పై ఏర్పాటు చేసిన ఉపన్యాసం పోటీలలో మహిళా విద్యార్థిని పోటాపోటీగా పాల్గొన్నారు. ఒక్కో మహిళా విద్యార్థి సమాజం లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను మహిళల పట్ల జరుగుతున్న వివక్షత లను ఈ ఉపన్యాసం పోటీలలో వివరించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు గా పి ఆర్ ఓ బాలనారాయణ ఉమెన్స్ సెల్ విభాగం విజయలక్ష్మి, రాధిక లు వ్యవహరించారు. గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులు ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు,స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారు, ఉపాధ్యక్షురాలు అనూష, కార్యదర్శి, సునీత, ప్రధాన కార్యదర్శి హేమలత సభ్యులు రాఘవేంద్ర రెడ్డి విజయ తదితరులు పాల్గొన్నారు.